# ఎన్నికలను లైట్‌గా తీసుకోవద్దు

మొదటి పేజీ తరువాయి

అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు.ఎన్నికల్లో అతివిశ్వాసం పనికిరాదని వ్యాఖ్యానించారు."ఎన్నికలు సమీపిస్తున్నాయి. వాటిని మనం తేలిగ్గా తీసుకోకూడదు. ఎప్పుడూ అతివిశ్వాసంతో ఉండకూడదనేది ఈ ఎన్నికలు నేర్పిన పాఠం. ప్రతి ఎన్నిక, ప్రతి స్థానం కఠినమైనదే. విజయం కోసం కష్టపడిపనిచేయాలి. అంతర్గత పోరు ఉండకూడదు" అని పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారు. ఆయన స్వంత రాష్ట్రం హరియాణాలో ఆప్ ఖాతా తెరవలేదు.హరియాణాలో భాజపా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా పయనిస్తోంది. ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్, ఆప్.. ఈ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడం వల్ల ఓట్లు చీలడం భాజపాకు లాభించిందనే చెప్పొచ్చు. ప్రభుత్వ వ్యతిరేకత తమకు కలిసివస్తుందని అంచనా వేసిన హస్తం పార్టీ ఆశలు తలకిందులయ్యాయి. చివరకు ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలు తారుమారయ్యాయి. ఇక త్వరలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ ఫలితాలతో ఆప్ అప్రమత్తంగా వ్యవహరించనుంది.

## మోదీజీ.. యుద్ధాన్ని ముగించాలని కోరుకుంటున్నాం

మొదటి పేజీ తరువాయి

ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు.అంతర్జాతీయ నాయకులలో భారత ప్రధాని ముఖ్యమైన నాయకుడని ఓల్మెర్ట్ పేర్కొన్నారు. 'ఇజ్రాయెల్- హమాస్‌ల సమస్యను పరిష్కరించేందుకు భారత్ నుంచి మద్దతు అవసరం. భారత్ అపారమైన, ముఖ్యమైన అత్యంత గౌరవనీయమైన దేశం. యుద్ధ ముగింపునకు ఆ దేశ నాయకత్వం మాకు, పాలస్తీనియన్లకు అత్యంత అవసరం ' అని ఆయన పేర్కొన్నారు.యుద్ధం ముగించాల్సిన సమయం వచ్చిందన్నారు. గాజాలో యుద్ధాన్ని ఆపాలని ఇజ్రాయెల్ నిర్ణయించుకుంటుందని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. 'మేము హమాస్ సైనిక శక్తిని విచ్ఛిన్నం చేశాం. గాజాలోని అనేక సొరంగాలను ధ్వంసం చేశాం. ఇజ్రాయెల్‌కు చెందినవారు ఎంతోమంది ఇప్పటికీ హమాస్ చేతిలో బందీలుగా ఉన్నారు. వారిని తిరిగి తీసుకురావడానికి యుద్ధాన్ని ఆపవలసి వస్తే.. అది కచ్చితంగా చేయాలి' అని ఆయన వెల్లడించారు.గత ఏడాది అక్టోబరు 7న హమాస్ దక్షిణ ఇజ్రాయెల్‌పై భీకర దాడులు చేశారు. ఈ దాడుల్లో 1,200 మంది మృత్యువాత పడగా.. 250 మంది బందీలుగా తీసుకెళ్లారు. ఈ దాడులకు ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు ప్రారంభించింది. వీటిలో 42 వేల మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందగా.. రెండు మిలియన్ల మంది నిరాశ్రయులయ్యారని గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది.

# ఇదీ చంద్రబాబు మార్క్ పాలన

మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు ప్రభుత్వం జీతాలు కూడా చెల్లించడం లేదని ఆయన విమర్శించారు. రూ. 400 కోట్లు ఇస్తున్నట్టు ప్రభుత్వం జీవో విడుదల చేసిందని... ఈ విషయాన్ని కుల మీడియా ఫ్రంట్ పేజీలో తాటికాయంత అక్షరాలతో రాసిందని అన్నారు. టీవీల్లో రోజంతా బ్రేకింగ్ న్యూస్ లు నడిచాయని చెప్పారు. జీవో విడుదలైనా... నిధులు మాత్రం హుళక్కి అయ్యాయని విజయసాయి దుయ్యబట్టారు. చంద్రబాబు కుతంత్రాలు అలాగే ఉంటాయని విమర్శించారు. సమగ్ర శిక్షణలో 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు 2 నెలలుగా జీతాలు లేవని అన్నారు. ప్రాణాలు రక్షించే 108, 104లో పని చేసే 6,500 మందికి జులై నుంచి నయా పైసా విదల్చలేదని చెప్పారు. వీరే కాదు అనేక డిపార్టుమెంట్లలో వేల మంది చిరుద్యోగుల జీవితాల్లో దసరా, దీపావళి పండుగలు వస్తున్నా... చిమ్మ చీకట్లు తొలగిపోలేదని అన్నారు. 'ఇదీ చంద్రబాబు మార్కు పాలన... దీన్ని మార్పు అనాలంట' అంటూ ఆయన ఎద్దేవా చేశారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై సెటైరికల్ కామెంట్స్ చేశారు వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి. సూపర్ సిక్స్ ఇస్తే ఏంటి? ఇవ్వకపోతే ఏంటి? మనకు కావాల్సింది రాష్ట్రాన్ని దోచుకోవడం అంటూ ఘాటు విమర్శలు చేశారు. కులం, మతం అంటూ అగ్గి రాజేసి అందులో చలి కాచుకోవాలి అంటూ కామెంట్స్ చేశారు.వైఎస్సార్‌సీపీ ట్విట్టర్ వేదికగా..చంద్రబాబు నైజం ... సూపర్ సిక్స్ ఇస్తే ఏమి, ఇవ్వకపోతే ఏమి నిత్యావసర వస్తువులు రేట్లు పెరిగితే మనకేంటి, పెరగకపోతే మనకేంటి టమాటా 100 అయితే మనకేంటి, 200 అయితే మనకేంటి... ఇసుక టన్ను 2000 అయితే మనకేం, 4000 అయితే మనకేంటి మరో 4 సంవత్సరాల తర్వాత ప్రజలకి దొంగహామీలిచ్చి, మభ్యపెట్టి, మోసగించి, ఓట్లు వేయించుకోవచ్చు! మనకి కావాల్సింది రాష్ట్రాన్ని దోచుకోవడం, కులం, మతం అంటూ అగ్గి రాజేసి అందులో చలి కాపుకోవడమే అంటూ విమర్శించారు.

## ఎగ్ పఫ్‌లకే రూ.మూడున్నర కోట్లు మింగేశారు

కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. వైకాపా ప్రభుత్వం ఇచ్చిన దానికంటే ఐదారు రెట్లు అదనంగా ప్రయోజనం కల్పించామని చెప్పారు.పరిహారం పంపిణీపై వైకాపా చేస్తున్న దుష్ప్రచారంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పట్టాభి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో వరదలు వస్తే బాధితులకు గరిష్ఠంగా రూ.4వేల పరిహారం మాత్రమే ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వంలో నీటమునిగిన ఇళ్లకు రూ.25వేల సాయం అందించారని చెప్పారు. వరద బాధితులకు ఎంత ఖర్చయిందో చెబుతున్నామన్నారు. ఏమీ దాచుకోమని.. చివరి వరకు దేనికి ఎంత ఖర్చుచేశామో స్పష్టంగా వెల్లడిస్తామని చెప్పారు."సచివాలయ భవనాలకు రంగుల కోసం గతంలో జగన్ ప్రభుత్వం రూ.3వేల కోట్లు తగలేసింది. సర్వేరాళ్లపై జగన్ బొమ్మకు రూ.700 కోట్లు, రుషికొండ ప్యాలెస్ పేరుతో రూ.600 కోట్లు, సాక్షిలో ప్రకటనలకు రూ.500 కోట్లు ఖర్చు చేశారు. ఎగ్ పఫ్‌లకే రూ.మూడున్నర కోట్లు మింగేశారు. ఇలా రంగులు, ప్రచార పిచ్చికి రూ.4,800 కోట్లు తగలేశారు. ప్రజలు కష్టాల్లో ఉంటే జగన్ ఏనాడైనా పరామర్శించారా?వరద బాధితులకు రూ.కోటి ఇస్తానని సెప్టెంబర్ 4న ప్రకటించారు.. ఇప్పటి వరకూ దిక్కులేదు." అని పట్టాభి వ్యాఖ్యానించారు.

## తొలిసారి అసెంబ్లీకి

వినేశ్ ఫొగాట్ విజయం సాధించారు. సమీప బీజేపీ అభ్యర్థి యోగేశ్ కుమార్‌పై 6,015 ఓట్ల మెజార్టీతో గెలిచారు. మొదటి ఆరు రౌండ్లలో బీజేపీ అభ్యర్థి ముందంజలో ఉన్నారు. ఆ తర్వాత నుంచి ప్రతి రౌండ్‌లోనూ వినేశ్ ఫొగాట్ మెజార్టీ పెరుగుతూ వచ్చింది.ఆరో రౌండ్ ముగిసే సమయానికి వినేశ్ ఫొగాట్ 1,200 ఓట్ల వెనుకంజలో ఉన్నారు. అయితే 7వ రౌండ్‌లోకి వచ్చేసరికి వినేశ్ ఫొగాట్ 38 ఓట్ల ఆధిక్యంలోకి వచ్చారు. ఆ తర్వాత ఆమె మెజార్టీ క్రమంగా పెరుగుతూ వచ్చింది. కాగా, జులానా అసెంబ్లీ స్థానంలో వినేశ్ ఫోగాట్ గెలవడం ఓ విశేషమైతే, ఈ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ 19 ఏళ్ల తర్వాత చేజిక్కించుకోవడం మరో విశేషం. వినేశ్ ఫొగాట్ విజయం సాధించడంతో మరో రెజ్లర్ బజరంగ్ పునియా అభినందనలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. విజయం సాధించిన భారత పుత్రిక వినేశ్ ఫొగాట్‌కు అభినందనలు... ఇది కేవలం జులానా సీటుకు సంబంధించిన పోటీ కాదు, అలాగే మూడు నాలుగు పార్టీల మధ్య పోరు కాదని పేర్కొన్నారు. ఈ పోరు బలమైన అణిచివేతశక్తులతో జరిగిన పోరు అని పేర్కొన్నారు. ఈ పోరులో వినేశ్ ఫొగాట్ గెలిచిందని రాసుకొచ్చారు.హర్యానా అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ అభ్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తోంది. క్షణక్షణం.. రౌండ్ రౌండ్ అధిక్యాలు తారుమారు అవుతుండటంతో తుది గెలుపు ఎవరిదో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి నెలకొంది. చాలా చోట్ల బీజేపీ, కాంగ్రెస్ మధ్య నువ్వానేనా అన్నట్లు పోటీ కొనసాగుతోంది.తాజాగా భారత రెజ్లర్, కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వినేశ్ ఫొగట్ హర్యానా ఎన్నికల్లో విజయం సాధించారు. జులానా నియోజవర్గంలో తమ ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి యోగేష్ కుమార్‌పై 5763 ఓట్ల తేడాతో వినేశ్ పైచేయి సాధించారు. తొలి నుంచి లీడ్‌లో కొనసాగిన రెజ్లర్ వినేష్ ఫోగట్.. మధ్యలో వెనుకంజలోకి వెళ్లారు. ఆ తర్వాత మళ్లీ పుంజుకొని విజయాన్ని ఆమె ఖాతాలో వేసుకున్నారు.

## కుల వృత్తులను ప్రోత్సహించడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. భారీ వరదల వల్ల మత్యకారులు తీవ్రంగా నష్ట పోయారని, మత్యకారులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం తీరుస్తుందని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ప్రజలు కోరి తెచ్చుకున్న ప్రభుత్వంలో పేదోడి ముఖంలో చిరునవ్వు చూడటమే లక్ష్యమన్నారు. వరదల వల్ల ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్న వారికి త్వరలోనే ఇళు _ ఇస్తామని స్పష్టం చేస్తూ అదే వేదిక నుంచి కూసుమంచి తహసీల్దార్ ను వరద బాధిత కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మీరు ఏ విశ్వాసంతో అయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారమిచ్చారో అదే విశ్వాసంతో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని మంత్రి పేర్కొన్నారు.ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ 1700 హెక్టార్ల విస్తీర్ణంను గత పూర్వ వైభవం తెచ్చే విధంగా మంత్రి పొంగులేటి సహకారంతో కృషి చేస్తామన్నారు. కేంద్రంతో ఇటు రాష్ట్రంతో మాట్లాడి వరద తాకిడికి నష్టపోయిన కుటుంబాలను ఆదుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీజ, మత్స్యశాఖ చైర్మన్, ఫిషరీస్ అధికారులు, ఆర్డీవో,జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, తహసీల్దార్ సురేష్ కుమార్,ఎంపీ ఓ రామచంద్రరావు, మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్,నాయకులు బజ్జురు వెంకట్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, చాట్ల పరుశరామ్, తదితరులు పాల్గొన్నారు.

## హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం

ఈ క్రమంలో రెండు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ బీజేపీకీ వ్యతిరేకంగా వచ్చినప్పటికి ఓట్ల లెక్కింపుతో హర్యానా రాష్ట్ర ప్రజల నిర్ణయం బహిర్గతమైంది.ఎవరూ ఊహించని విధంగా హర్యానలో బీజేపీ 50 కంటె ఎక్కువ స్థానాల్లో లీడ్‌లో కొనసాగుతుంది. ఇందులో ఇప్పటికే 38 స్థానాల్లో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో గతంలో కంటే ఈ సారి బీజేపీ మరో 11 స్థానాలు ఎక్కువ దక్కించుకుంది. ఈ విజయంపై ప్రధాని మోడీ స్పందించారు.హర్యానాలో 50 కంటే ఎక్కువ స్థానాలు సాధిస్తున్నందుకు.. పార్టీ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా.. హర్యానా సీఎం నాయబ్‌సింగ్‌కి ఫోన్ చేసిన ప్రధాని మోడీ..సీఎం నాయబ్‌సింగ్‌కి అభినందనలు తెలిపారు. మరోపక్క జమ్మూ కాశ్మీర్ లో కూడా బీజేపీ ఎవరు ఊహించని విధంగా పుంజుకుంది. టీడీపీతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లగా.. బీజేపీ గత ఎన్నికల్లో సాధించిన 25 సీట్ల కంటే ప్రస్తుతం.. మరో నాలుగు కలుపుకుని మొత్తం 29 స్థానాల్లో ముందంజలో కొనసాగుతుంది.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చంద్రబాబు భేటీ



ప్రమాదంలో ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్ర ప్రసాద్ భార్య జ్యోత్స్న మృతిపై ఆయన విచారం వ్యక్తం చేశారు. మహిళలు, విద్యార్థినులను చైతన్య పరిచేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించిన జ్యోత్స్న మృతి బాధాకరమన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బస్సు ప్రమాదానికి గల కారణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని, అవసరమైన సాయం అందించాలని తన కార్యాలయ అధికారులకు సీఎం సూచించారు.

జ్యోత్స మృతి కలచివేసింది

మహిళా భద్రత, సాధికారత కోసం ఉద్యమించిన ప్రముఖ సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి గొల్లపల్లి జ్యోత్స్న రాజస్థాన్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందడం తీవ్రంగా కలచివేసిందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఆమె మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. విహారయాత్ర విషాదయాత్రగా మారడం బాధాకరమని, ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజేంద్ర ప్రసాద్, న్యాయవాదులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఇవాళ చంద్రబాబు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. అమరావతి అవుటర్ రింగ్ రోడ్, నేషనల్ హైవేల అభివృద్ధి తదితర అంశాలను ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశం అనంతరం, ఢిల్లీలో సీఎం చంద్రబాబు అధికారిక నివాసానికి కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి వచ్చారు. విశాఖ ఉక్కు పరిశ్రమను సెయిల్ (స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్)లో విలీనం చేయడంపై చంద్రబాబు, కుమారస్వామి మధ్య కీలక చర్చ జరిగింది. సెయిల్ లో విలీనం అనంతరం విశాఖ ఉక్కు పరిశ్రమ పరిస్థితి, కార్మికుల స్థితిగతులు మెరుగవ్వాలనే విషయాన్ని చంద్రబాబు కేంద్రమంత్రి కుమారస్వామికి స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం నిన్న ఢిల్లీ వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పలువురు కేంద్రమంత్రులతో సమావేశం అవుతున్నారు.ఈ క్రమంలో మంగళవారం సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామితో భేటీ అయ్యారు. ముందుగా కుమారస్వామి నివాసానికి వెళ్ళిన బాబును.. ఆయన సాదరంగా ఆహ్వానించారు. అనంతరం విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయడంపై సుదీర్ఘంగా చర్చించినట్టు తెలుస్తోంది. కాగా ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయిన విశాఖ ఉక్కు పరిశ్రమను గట్టెక్కించడానికి సీఎం ప్రధానితో పాటు పలువురు కేంద్రమంత్రులతో మంతనాలు జరుపుతున్నారు.

కుల వృత్తులను ప్రోత్సహించడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. భారీ వరదల వల్ల మత్యకారులు తీవ్రంగా నష్ట పోయారని, మత్యకారులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం తీరుస్తుందని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ప్రజలు కోరి తెచ్చుకున్న ప్రభుత్వంలో పేదోడి ముఖంలో చిరునవ్వు చూడటమే లక్ష్యమన్నారు. వరదల వల్ల ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్న వారికి త్వరలోనే ఇళ్లు ఇస్తామని స్పష్టం చేస్తూ అదే వేదిక నుంచి కూసుమంచి తహసీల్దార్ ను వరద బాధిత కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మీరు ఏ విశ్వాసంతో అయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారమిచ్చారో అదే విశ్వాసంతో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని మంత్రి పేర్కొన్నారు.ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ 1700 హెక్టార్ల విస్తీర్ణంను గత పూర్వ వైభవం తెచ్చే విధంగా మంత్రి పొంగులేటి సహకారంతో కృషి చేస్తామన్నారు. కేంద్రంతో ఇటు రాష్ట్రంతో మాట్లాడి వరద తాకిడికి నష్టపోయిన కుటుంబాలను ఆదుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీజ, మత్స్యశాఖ చైర్మన్, ఫిషరీస్ అధికారులు, ఆర్డీవో,జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, తహసీల్దార్ సురేష్ కుమార్,ఎంపీ ఓ రామచంద్రరావు,

# దండగమారి పాలనలో పండుగపూట కూడా పస్తులే



నానా తిప్పలు పడుతున్నారని రాసుకొచ్చారు.ఒకటో తేదీనే జీతాలు ఇస్తామని పలికిన ప్రగల్భాలు ఎటు పోయాయని నిలదీశారు. దసరా దగ్గరకు వచ్చినప్పటికీ సరుకులు కొనడానికి ఉద్యోగుల చేతిలో నయాపైసలు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో పెడితే బతుకుబండి ఎలా నడుస్తుందని ప్రశ్నించారు.కాంగ్రెస్ 10 నెలల పాలనలో తెచ్చిన రూ.80 వేల కోట్ల అప్పులు ఎక్కడకు పోయాయో చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం చిరుద్యోగులు, చిన్న జీతాల కార్మికుల అవస్థలను దృష్టిలో ఉంచుకొని వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఆ రైతును నేను కూడా కలిశాను... అతనితో మాట్లాడాను... మరి నాపై కూడా కేసు పెడతారా డీజీపీ గారూ? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అనవసరంగా గెలిచిందని, కేసీఆర్ గెలవాల్సిందని నల్గొండ జిల్లాలోని ముషంపల్లి గ్రామానికి చెందిన రైతు మల్లయ్య అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను జర్నలిస్ట్ గౌతమ్ పోతగోని తన యూట్యూబ్ ఛానల్లో పోస్ట్ చేశాడు. దీంతో పోలీసులు ఆ జర్నలిస్ట్‌పై కేసు పెట్టారు.ఈ ఘటనపై కేటీఆర్ స్పందించారు. అసలు ఈ వీడియోలో తప్పు ఏముందని డీజీపీని ప్రశ్నించారు. జర్నలిస్ట్ గౌతమ్ గౌడ్‌పై కేసు ఎందుకు నమోదు చేశారని నిలదీశారు. నేను కూడా ముషంపల్లిలో రైతు మల్లయ్యను కలిశానని, అతనితో మాట్లాడానని వెల్లడించారు. అలాంటప్పుడు నాపై కూడా కేసు పెడతారా? అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

వీడియోలో ఏముంది?

కేసీఆర్ గెలిస్తేనే మాకు బుక్కెడు బువ్వ దొరుకుతుందని, లేకుంటే కంపలో పడి చచ్చిపోయినట్లేనని రైతు మల్లయ్య అన్నారు. కేసీఆర్ సార్ ఎక్కడ ఉన్నా రావాలన్నారు. ఇప్పుడు మాత్రం నీళ్లు లేక... కరెంట్ లేక వ్యవసాయం లేదని, దీంతో చావాలనిపిస్తోందన్నారు. ప్రస్తుత పాలనలో రైతుబంధు రావడం లేదన్నారు. కేసీఆర్ ఎక్కడున్నా రావాలని, ఆయనకే ఈసారి ఓటు వేస్తామన్నారు. మూసీ ప్రాజెక్టు మూ టల లెక్కలు చెప్పేందుకే సీఎం రేవంత్‌రెడ్డి హస్తిన పర్యటనలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పేదల గూడు చెదరగొట్టేందుకు ఢిల్లీలో తన బాస్‌లతో మంతనాలు చేస్తున్నారని మండిపడ్డారు. పదినెలల పాలనలో 23మార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం రాష్ట్రానికి తెచ్చిన నిధులు, చేసిన మేలు ఏమిటో చెప్పాలన్నారు. ఈ మేరకు సోమవారం కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యధిక పర్యాయాలు ఢిల్లీకి వెళ్లిన సీఎంగా రేవంత్ రికార్డు సృష్టిస్తున్నారని అన్నారు.సీటు కాపాడుకునేందుకే: అధిష్టానం మెప్పు కోసం తరచూ ఢిల్లీకి వెళుతున్న సీఎం రేవంత్ తన బాస్ లకు జై కొట్టి సీటును కాపాడుకునే ప్రయత్నాల్లో ఉన్నాడని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ పాలనపై కాంగ్రెస్ అధిష్టానం సంతృప్తిగా లేనందునే పదేపదే ఢిల్లీకి పిలిచి ఆయనకు చివాట్లు పెడుతోందన్నారు. సీఎం ఢిల్లీ పర్యటన తీరు చూస్తే ఐదేళ్లలో ఆయన 125 మార్లు ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే ఢిల్లీకి గులాంగిరీ తప్పదని గతంలో తాము చెప్పిందే వాస్తవమవుతోందన్నారు. నిధులు తెస్తానంటూ మోసగిస్తున్నాడు: కేంద్రంలోని పెద్దలను ఒప్పించి రాష్ట్రానికి నిధులు తెస్తానంటూ నమ్మబలుకుతున్న రేవంత్ ఇప్పటి వరకు రాష్ట్రానికి తెచ్చిన నిధుల లెక్క తేల్చాలన్నారు. కేంద్ర బడ్జెట్‌తోపాటు ఇటీవల వరద సాయంలో తెలంగాణకు కేంద్రం తీవ్ర అన్యాయం చేసిందని చెప్పారు.

## కన్వీనర్ కోటాలో ఆ ర్యాంకులకు ఎంబీబీఎస్ సీట్లు రావడం

# చరిత్రలో ఇదే తొలిసారి.. ఆ ఘనత కేసీఆర్‌దే



నీట్‌లో 3 లక్షలకు పైగా ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు కూడా కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు రావడం సంతోషించదగ్గ విషయమని చెప్పారు. బీసీ ఏ కేటగిరిలో 3.35 లక్షల ర్యాంకు వచ్చిన విద్యార్థికి, ఎస్సీ కేటగిరీలో 3.11 లక్షల ర్యాంకు, ఎస్టీ కేటగిరీలో 2.89 లక్షల ర్యాంకు, బీసీ బీలో 2.27 లక్షలు, బీసీ సీలో 3.14 లక్షలు, బీసీ డీలో 2.13 లక్షలు, బీసీ ఈలో 2.24 లక్షల ర్యాంకులు సాధించిన వారికి ఎంబీబీఎస్ సీట్లు రావడం చరిత్రలో ఇదే మొదటిసారని తెలిపారు. కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.మారుమూల ప్రాంతాలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని చేరువ చేయడం, తెలంగాణ బిడ్డలు డాక్టర్ కావాలనే కలను స్వరాష్ట్రంలోనే ఉండి సుసాధ్యం చేసుకోవాలని జిల్లాకు ఒక మెడికల్ కాలేజిని కేసీఆర్ ఏర్పాటు చేశారన్నారు. గత పదేండ్ల కాలంలో రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 5 నుంచి 34కు పెరిగాయని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు కలిపి మొత్తం మెడికల్ కాలేజీల సంఖ్య 20 నుంచి 60కి చేరాయన్ని వెల్లడించారు. దీంతో రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 2850 నుంచి 8315లకు పెరిగిందని, ఎంబీబీఎస్ చదవాలనుకునే విద్యార్థులకు అవకాశాలు గణనీయంగా పెరిగాయన్నారు."కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు. మూడు లక్షల పైగా ర్యాంకులు వచ్చిన తెలంగాణ విద్యార్థులకు కూడా కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు రావడం సంతోషించదగ్గ విషయం. బీసీ-ఏ కేటగిరిలో 3.35 లక్షల ర్యాంకు వచ్చిన విద్యార్థికి, ఎస్సీ కేటగిరీలో 3.11 లక్షల ర్యాంకు వచ్చిన విద్యార్థికి, ఎస్టీ కేటగిరీలో 2.89 లక్షల ర్యాంకు, బీసీ-బి లో 2.27 లక్షలు, బీసీ-సీ లో 3.14 లక్షలు, బీసీ-డి లో 2.13 లక్షలు, బీసీ-ఈ లో 2.24 లక్షల గరిష్ట ర్యాంకులు సాధించిన వారికి ఎంబీబీఎస్ సీట్లు రావడం చరిత్రలో ఇదే మొదటిసారి.మారుమూల ప్రాంతాలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని చేరువ చేయడం, తెలంగాణ బిడ్డలు డాక్టర్ కావాలనే కలను స్వరాష్ట్రంలోనే వుండి సుసాధ్యం చేసుకోవాలని కేసీఆర్ గారు జిల్లాకు ఒక మెడికల్ కాలెజి ఏర్పాటు చేశారు. కేసీఆర్ పాలనలో గడిచిన పదేళ్ల కాలంలో రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 5 నుంచి 34కు పెరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కలిపి మొత్తం మెడికల్ కాలేజీల సంఖ్య 20 నుంచి 60కి చేరాయి.వైద్య విద్యకు తెలంగాణను కేరాఫ్ అడ్రస్ గా చేసిన ఘనత కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి దక్కుతుంది. దీంతో తెలంగాణలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 2850 నుంచి 8315లకు పెరిగి, ఎంబీబీఎస్ చదవాలనుకునే విద్యార్థులకు అవకాశాలు గణనీయంగా పెరిగాయి. వైద్య విద్య కోసం చైనా, ఉక్రెయిన్, రష్యా, ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయింది. రాష్ట్రంలో పెరిగిన మెడికల్ సీట్లను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని, తెలంగాణాలో ఉంటూ వైద్య విద్య చదివి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాను." అంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.

# ఎవరైనా రూల్స్ పాటించాల్సిందే

మొదటి పేజీ తరువాయి

దేశంలో వాహనాలకు సంబంధించి 15 సంవత్సరాలు మనం వాడే వాహనాలు , 8 సంవత్సరాలు ప్రైవేట్ వాహనాలు స్క్రాపింగ్ పాలసీ తీసుకురావడం జరిగిందన్నారు.

### యునిసెఫ్ సహకారంతో...

కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అమలవుతున్న పాలసీలు అధ్యయనం చేసి ఇక్కడ అమలు చేసే దానిపై జీవో తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. వాహనాల చెకింగ్‌కు సరైన విధానం అమలు జరగడం లేదని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ తీసుకొస్తున్నామన్నారు. ఒక్కో సెంటర్‌కు రూ.8 కోట్లు ఖర్చు అవుతుందని... రాష్ట్రంలో 32 సెంటర్లు తీసుకొస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా సంవత్సరానికి లక్షా 60 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని తెలిపారు.తెలంగాణలో కూడా రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలుపై ప్రత్యేక నిబంధనలు తీసుకొస్తున్నామన్నారు. రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కలిస్తున్నామని చెప్పారు. వచ్చే నెలలో రోడ్డు సేఫ్టీ మంత్ ఉందని.. సిగ్నల్, జీబ్రా క్రాసింగ్ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటి వరకు 8 వేల లైసెన్స్2లు రద్దు చేయబడ్డాయన్నారు.



ఎవరైనా రూల్స్ పాటించాల్సిందే..

"ప్రాణంపోతుంది.. ప్రాణం నుంచి రక్షించుకోవడానికి సుప్రీం కోర్టు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నాం.. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే డ్రైవింగ్ లైసెన్స్ పొందే అవకాశం ఉండదు. వాహనాలు కొనుక్కున్నా... వారి పేరు మీద నమోదు చేసుకునే అవకాశం ఉండదు. ప్రాణ నష్టాన్ని అవేర్నెస్ క్రియేట్ చేయడం చిన్న పిల్లల స్థాయి నుంచి ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు తీసుకోవాలి. ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ వాహనాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. కొత్తగా 113 మంది వెహికిల్ ఇన్స్పెక్టర్లు నియామకాలు పూర్తి చేసుకొని విధుల్లోకి రాబోతున్నారు.. వారిని మరింతగా ఉపయోగించుకుంటాం. ఆర్టీసీలో ఎంవీఐ రూల్స్ అమలు అవుతున్నాయి. ఎక్కడ ఇబ్బంది లేదు. జీహెచ్ఎంసీలో ఉన్న వాహనాలు అయినా ఏదైనా రూల్స్ పాటించాల్సిందే. ప్రభుత్వ వాహనాలకు కూడా నిబంధనలు వర్తిస్తాయి.. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన రవాణా శాఖ అంశాలు ఇరు రాష్ట్రాల అధికారులు చర్చిస్తారు. టీఎస్ నుంచి టీజీకి మారినప్పుడు.. టీఎస్ వాహనాలు మళ్లీ టీజీగా మారుతాయని చెప్పలేదు. కొత్త వాహనాలు టీజీగా వస్తున్నాయి. నిబంధనలు ఉల్లఘించి వాహనాలు లైసెన్స్ రద్దు అయితే వాళ్ళు వాహనాలు కొనడానికి ఉండదు.. వాహనాలు నడపడానికి ఉండదు. మా డిపార్ట్‌మెంట్ నుంచే కాకుండా యూనిసెఫ్ వారితో కూడా అవగాహన కల్పిస్తున్నాం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపికైన క్రీడాకారుడిని అభినందించిన బాడీ బిల్డింగ్ జిల్లా అధ్యక్షుడు



ఎటపాక (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్. ఇటీవల హైదరాబాద్ లోని బాలానగర్లో జరిగిన రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో బంగారు పతకం సాధించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మహంతి వెంకట కృష్ణాజి ( సుధా జ్యువెలర్స్ అధినేత ) నీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు టి.వసంతరావు (ప్రముఖ సీనియర్ న్యాయవాదులు) అభినందించారు. ఈ సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ గోవాలో ఈనెల 14 నుంచి 18 వరకు జరిగే జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో మహంతి వెంకట కృష్ణాజీ పాల్గొని బంగారు పతకం సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.రానుపోను ఖర్చులకు 5000/- రూపాయలు పారితోషకం అందించారు. గతంలో కూడా ఈ క్రీడాకారుడు జిల్లా, రాష్ట్ర, మరియు జాతీయస్థాయి పోటీల్లో కూడా పలుమార్లు పాల్గొని రాణించడం జరిగింది అని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఎంపికైన క్రీడాకారున్ని పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి తదితరులు అభినందించడం జరిగింది.

## ముంపు మండలాల సమస్యపై పర్యటన శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ కి వివరిస్తున్న మండలం అధ్యక్షులు మారాసు గంగాధర్



ఎటపాక (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు నిడదవోలు ఎమ్మెల్యే శ్రీ కందుల దుర్గేష్ కి జనసేన పార్టీ నియోజకవర్గ మండల అధ్యక్షులు కలవడం జరిగింది ఈ సందర్భంగా ఎటపాక జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ ఆధ్వర్యంలో సంఘ సేవకురాలు వీర వెంకట సత్యనారాయణమ్మ నీ కందుల దుర్గేష్ చేతుల మీదుగా కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది అలాగే మండల అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ ముంపు మండలాల్లో ఉన్నటువంటి పోలవరం నిర్వాసితుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అలాగే ఎటపాక మండలంలోని కొన్ని గ్రామాలు కృష్ణవరం చలం పాలెం ఎర్రగట్టు గన్నవరం గ్రామాలు 45 అడుగుల గోదావరి వస్తేనే మునిగిపోయే గ్రామాలు ముంపు జాబితాలో లేకపోవడం బాధాకరమని వారికి తెలియజేశారు అలాగే ఏటపాక మండలంలో హాస్పిటల్ వసతి కూడా లేదని ఎవరైనా చనిపోయినట్లయితే పోస్టుమార్టం నిమిత్తం కూడా భద్రాచలం తీసుకోవాల్సింది వస్తుందని వారి దృష్టికి తీసుకెళ్లారు అలాగే మండలంలో ఉన్నటువంటి ఎన్నో రకాల సమస్యలను వారితో చర్చించడం జరిగింది. అలాగే ఎటపాక మండలంలోని ఐదు పంచాయతీలు తెలంగాణలో కలపాలనే డిమాండ్ గురించి కూడా చర్చించడం జరిగింది. దానికి వారు స్పందిస్తూ మన 5 పంచాయతీలను తెలంగాణలకు వెళ్లడం జరగదని మీరు భయపడవద్దని భరోసా ఇచ్చారు అలాగే మీ యొక్క సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని మీ యొక్క ముంపు మండలాలైన చింతూరు కూనవరం విఆర్ పురం ఎటపాక మండలాల్లో వారం రోజుల్లో పర్యటిస్తారని అక్కడ సమస్యల పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు ఆనంద్ యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకట్ ఉపాధ్యక్షు మొల సతీష్ రంపచోడవరం మండలం అధ్యక్షులు అపోలో శ్రీనివాస్ రంపచోడ నియోజకవర్గ సమన్వయకర్త కుర్ల రాజశేఖర్ రెడ్డి కుంజం సిద్దు దుర్గాప్రసాద్ సత్య కూనవరం మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర విఆర్ పురం మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ చింతూరు జనసేన పార్టీ సీనియర్ నాయకుల పయ్యావుల నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు తీగల రవి దేవీపట్నం మండల అధ్యక్షులు చారపు రాయుడు సాయి రాజు అడ్డతీగల జయరాం అధిక సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

## గౌరీదేవి పేట జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనకార్యక్రమం



ఎటపాక (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : అల్లూరి సీతారామరాజు జిల్లాఎటపాక మండలంగౌరీదేవి పేట. తేదీ 6 అక్టోబర్ 2024 గౌరీదేవి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987 88 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆరు అక్టోబర్ 2024 ఆదివారం నాడు భద్రాచలంలోని లయన్స్ క్లబ్ హాల్లో చాలా ఘనంగా వైభవపేతంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమాన్ని వందేమాతరం గీతంతో ప్రారంభించి కీర్తిశేషులు అయిన గురువులను మిత్రులను స్మరించుకొని శ్రద్ధాంజలి ఘటించి అందరి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించుకొని ఆ కార్యక్రమానికి విచ్చేసిన గురువులు శ్రీ బాపూజీ మాస్టర్ ని, శ్రీమతి సరోజినీ మేడం ని ,శ్రీ గురు మహేశ్వరరావు మాస్టర్ ని చాలా ఘనంగా గౌరవించుకొని వారిని పూలమాలలతో పట్టు శాలువాలతో సత్కరించుకున్నారు అలాగే వారికి పట్టు వస్త్రాలని బహుకరించారు తదుపరి ప్రస్తుతం గౌడయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయులు ని వేదిక మీదికి ఆహ్వానించి వారి చేతుల మీదుగా 2024 మార్చి నెలలో ఉత్తీర్ణులైన ప్రథమ స్థానం ద్వితీయ స్థానం వచ్చిన విద్యార్థులకు 2100 మరియు 1500 బహుమానంగా ఇచ్చారు అలాగే ప్రస్తుత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గౌరిదేపేట పాఠశాలకు ఒక బీరువా మరియు మూడు చైర్లు డొనేట్ చేశారు అలాగే ఈ కార్యక్రమం అనంతరం అక్కడికి విచ్చేసిన పూర్వ విద్యార్థులు ఆటలతో పాటలతో హోరెత్తించారు చివరిగా గురువుల ఆశీర్వచనం తీసుకొని వారి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు జనగణమన జాతీయగీతంతో కార్యక్రమాన్ని ముగించారు ఈ కార్యక్రమాన్ని అడపా శ్రీనివాసరావు కర్రీ రామ్ నివాస్ నక్క శ్రీనివాస్ కోవెల రమేష్ మరియు వారి మిత్రబృందం సహాయ సహకారాలతో చాలా ఘనంగా నిర్వహించారు

## ఆశాలు,ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం

### -వ్యక్తిగత శుభ్రతపై పలు సూచనలు
### -గ్రామాల్లో అవగాహన కల్పించాలి
### -డాక్టర్ సుష్మా,డాక్టర్ ముఖర్జీ



రాజవొమ్మంగి, (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సుష్మా,డాక్టర్ ముఖర్జీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లు,వైద్య సిబ్బందితో వారు సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆశా వర్కర్స్ యొక్క పనితీరుపై రివ్యూ,ప్రతి రోజు వారికీ కేటాయించిన గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి నియోనేటల్ చిల్డ్రన్స్ (29 రోజుల లోపు పిల్లలు)5 సంవత్సరాల లోపు పిల్లలను,వారి తల్లితండ్రులను,60 సంవత్సరాలు నిండిన ముసలి వారి వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత,హ్యాండ్ వాష్ తదితర అంశాలపై వారికి పూర్తి అవగాహన,చిన్న పిల్లలకు తరచూ వచ్చే రొంప,దగ్గు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనా కల్పించారు దోమల వలన కలిగే మలేరియా,డెంగీ,విష జ్వరాలు,తదితర వ్యాధులు నివారణ చర్యల్లో భాగంగా ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలని,ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని,టీబీ వ్యాధి నివారణ పట్ల తగు జాగ్రత్తలు,ఇలా పలు అంశాలపై అవగాహన కల్పించారు అలాగే ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం లు, ఆశాలు పెండింగ్ లేకుండా ఆన్లైన్ వర్క్ ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ పద్మావతి,ఎస్ యూ ఓ చీడిపల్లి ప్రసాద్,ఎం పి హెచ్ ఎస్( ఎం)సుధాకర్, ఎం పి హెచ్ ఎస్ (ఎఫ్) రామ బాయ్,లక్ష్మమ్మ,రామారావు,సంపత్, లక్ష్మణ్,దేవి,రేవతి,హెల్త్ అసిస్టెంట్స్ నాని బాబు, లక్ష్మయ్య, సత్యనారాయణ, గఫూర్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు

## మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం

### ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజు



హసన్ పర్తి మండలం (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : హసన్ పర్తి మండల కేంద్రము లోని పెద్ద చెరువులో మంగళవారం రోజున ముదిరాజ్ కులస్తులు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులతో కలిసి హసన్ పర్తి చెరువులో 80 వేల పిల్లలకు గాను తొలివిడతగా 40వేల చేప పిల్లలను చెరువులో వేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హసన్ పర్తి మత్స్యకారులసంఘం వారు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుని శాలువాతో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ. చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని అన్నారు. ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. గత పాలకులు ప్రచార ఆర్భాటం తప్ప మత్స్యకారులను ఆదుకున్నది ఏమీ లేదని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్య చరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడుతున్నాదని అన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులో చేపలను పెంచడానికి చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో పంపిణీ చేస్తున్నదని అన్నారు. అధిక మొత్తంలో చేపలు పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేప పిల్లలను పంపించడం జరుగుతుందని అన్నారు. మత్స్యకారులు ప్రత్యేక శ్రద్ధతో చెరువులలో కుంటలలో చేపల పెంపకం చేయాలని, పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపితం కావాలని కోరారు. చేపల వేట కోసం వెళ్లిన మృత్యువాత పడిన మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి 66 డివిజన్ స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగళ్ళపల్లి తిరుపతి, స్థానిక డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, విసం సురేందర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు మత్స్యశాఖ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ముదిరాజ్ కులస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలం (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : హసన్ పర్తి మండల పరిధిలోని డివిజన్లు మరియు గ్రామాలలో అనారోగ్యానికి గురైన 34 మంది బాధితులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు సుమారు 10 లక్షల 84వేల రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. ప్రజా సంక్షేమం కోసం. ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని



ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రములో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే కెఆర్ నాగరాజుకి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరకుంట బాబును పరామర్శించిన దద్దాల



కనిగిరి (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :ఇటీవల సెల్ ఫోన్ వల్ల ప్రమాదానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న కనిగిరి మండలం బుడ్డాయిపల్లి గ్రామనికి చెందిన వైసీపీ నాయకులు కుమ్మరకుంట బాబును కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మంగళవారం పరా మర్శించారు.ప్రమాదానికి గల కారణం మరియు ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.బాబును పరామర్శించినవారిలో జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి,కంబాలదిన్నె సర్పంచ్ నీలం రమణయ్య,పిచ్చాల హజరత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కుమ్మరకుంట సౌందర్య రవి,ఎంపిటిసి విజయలక్ష్మి,మాలకొండయ్య, తమ్మినేని తిరుపతయ్య,దయానందం, పేతురు,తిరిపాలు, రోశయ్య, యాకోబు, ఇశ్రాయేలు,సుదర్శనం, దేవసహాయం, శేసయ్య, నాగార్జున,గోబ్బిళ్ళ శ్రీను, వాకమళ్ల రాజశేఖర్, శ్రీహరి రెడ్డి, సిద్ధారెడ్డి,వైసీపీ నాయకులు పాల్గొన్నారు

## విజ్ఞాన్స్ లో వైభవంగా దేవి శరన్నవరాత్రి వేడుకలు.



పొన్నూరు (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : సిరి సంపదలకు ప్రతీక అమ్మవారు అని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మంగళవారం నవరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజున యూనివర్సిటీలో అమ్మవారిని మహాలక్ష్మి దేవి రూపంలో అలంకరించారు. కార్యక్రమానికి విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సతీమణి లావు నిర్మల హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్లర్ మాట్లాడుతూ నవరాత్రుల్లో ఆరో రోజు చాలా విశేషమైనదన్నారు. మహాలక్ష్మి దేవి అమ్మవారిని సిరి సంపదలు, శుభకార్యాలకు ప్రతీకగా పూజిస్తారని పేర్కొన్నారు. మహాలక్ష్మి దేవిని కేవలం ధన సమృద్ధి మాత్రమే కాకుండా ఆరోగ్యం, సంతోషం, శాంతి మరియు జ్ఞానం ప్రసాదించే దైవంగా కూడా భావిస్తారన్నారు. విద్యార్థులు మహాలక్ష్మి స్తోత్రాలు, లక్ష్మీ అష్టకం లాంటి భక్తి గీతాలను పఠించడం ద్వారా జీవితంలో ఆధ్యాత్మిక మరియు భౌతిక ఆనందాన్ని పొందవచ్చునన్నారు. ఆద్యలక్ష్మి, ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, గజలక్ష్మి, సంతోషలక్ష్మి, వీరలక్ష్మి, విద్యాలక్ష్మి, విజయలక్ష్మి ఇలా 8 రూపాలలో అమ్మవారు దర్శనమిస్తారని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని మనసారా కోరుకున్నట్లు తెలిపారు. నవరాత్రి అంటే కేవలం తొమ్మిది రోజులు చేసుకునే ఉత్సవం కాదని... స్త్రీ తత్వం తాలూకు మూడు పరిమాణాలైన దుర్గ, లక్ష్మి, సరస్వతిగా కొలిచే ఉత్సవమన్నారు. అమ్మవారిలోని ధైర్యసాహసాలను మహిళాలోకం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సతీమణి లావు నిర్మల, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నివాసాల మధ్య సెల్ టవర్ నిర్మించ రాదంటూ స్థానికుల ఆందోళన



కనిగిరి (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీ వెంకటేశ్వరా థియేటర్ వెనకవైపు సెల్ టవర్ నిర్మాణానికి మంగళవారం సాయంత్రం యంత్రాలతో పనులు మొదలుపెట్టగా స్థానికులు అడ్డుకొని ఆందోళన చేపట్టారు. పేదలు నివసించే ప్రాంతాల్లో సెల్ టవర్ నిర్మించడం వలన రేడియేషన్ తోటి భయంకరమైన వ్యాధుల బారిన పడతామని సెల్ టవర్ నిర్మించడానికి వీలులేదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నిర్మాణాలను అడ్డుకొగా మరల ఎలా వస్తారని నిలదీశారు. సెల్ టవర్ నిర్మిస్తే ఊరుకునేది లేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు చొరవచూపి పేదలు నివసించే ప్రాంతంలో సెల్ టవర్ నిర్మించకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## రేపల్లె ఆర్డిఓ గా రామలక్ష్మి బాధ్యతల స్వీకరణ

రేపల్లె (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులసాధారణ బదిలీల లో భాగంగా రేపల్లె ఆర్డీవో గా రామలక్ష్మి బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన ఆర్డిఓ హేలషారోన్ రేపల్లె నుండి బదిలీపై వెళ్లడంతో రామలక్ష్మి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు అమరావతి సచివాలయంకు వెళ్లి రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల మంత్రి అనగాని సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ డివిజన్ స్థాయి అధికారులందరినీ సమన్ వయం చేసుకొని ఎటువంటి చెడ్డ పేరు రాకుండా డివిజన్ను అభివృద్ధి దిశలో పయనింపజేయాలని ప్రభుత్వ నిబంధనలను అనుసరించి పని చేయాలని సూచించారు

## నేడు భైరవకొనలో ప్రత్యేక పూజలు చేయనున్న దద్దాల



కనిగిరి (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : సియస్ పురం మండలంలో వెలసిన దక్షిణ భారత దేశంలో ప్రసిద్ధి గాంచిన భైరవకోణలో కనిగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ బుధువారం ప్రత్యేక పూజలు చేయనున్నట్లు మంగళవారం పార్టీ కార్యాలయం నుండి ఒక ప్రకటనను విడుదల చేశారు. దసరా పండుగను పురస్కరించుకొని నవరాత్రులలో భాగంగా భైరవకోణలో వెలసిన త్రిముఖ దుర్గాంభిక అమ్మవారికి కనిగిరి నియోజకవర్గం ప్రజల తోపాటు రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూజలు చేయనున్నట్లు తెలిపారు. ఈపూజ కార్యక్రమానికి సియస్ పురం మండలం వైసీపీ నాయకులు పాల్గొనాలని కోరారు

## పొలం పిలుస్తుంది రైతులకు సూచనలు



ఆమదాలవలస మండలం, (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : కటాచార్యులు పేట రామచంద్రాపురం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు రైతులకు పంటల యాజమాన్య పద్ధతులు గురించి ఎరువుల యాజమాన్యం మరియు పంటలలో వచ్చే చీడపీడలు, తెగుళ్ళను ఏ విధంగా ఎదు ర్కోవాలని ఆర్థిక పరిమిత స్థాయి దాటితేనే మందులు పిచికారీ చేయాలనీ చెప్పడం



జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా వరి పొలాలను పరిశీలించారు.పొలం పరిశీలనలో భాగంగా కుళ్ళు తెగులును గుర్తించడం జరిగింది హెక్సకొనజోల్ 2ఎమ్/లీ నీటికి పిచికారీ చేయమని చెప్పారు, ఆకు ముడత నివారణకు 300గ్రా/ఎకరా, తెల్లదోమ నివారణకు బుప్రోజిన్ 320మి.లీ ఎకరాకు 200లీ నీటిలో పిచికారీ చేయమని చెప్పడం జరిగింది. ఈ పంట ఈకేవైసీ నకు ఈనెల 9 వరకు మాత్రమే సమయం ఉంది ఇంకా ఈకేవైసి చేయించుకొని రైతులు చేయించుకోమని చెప్పడం జరిగింది. అధికారులు , గ్రామ రైతులు పాల్గొన్నారు

## 12న సజ్జావారిపాలెం లో మాలల చైతన్య సదస్సు

రేపల్లె (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :ఆగస్టు 1న ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను ఉప కులాల వారీగా వర్గీకరించి క్రిమిలేయరును అమలు పరచుకోవచ్చునని ఆదేశాలనిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఈనెల 12న శనివారం ఉదయం 10 గంటలకు బాపట్ల జిల్లా నగరం మండలం సజ్జావారిపాలెం మెయిన్ రోడ్ లోని లక్ష్మీ గణపతి ఫంక్షన్ హాల్ నందు మాలల చైతన్య సదస్సును నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్స్ జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది దోవా రమేష్ రాంజీ మాల ఉద్యోగుల సంఘం నాయకులు దోనెపాటి ప్రసాదు మాల మహానాడు రేపల్లె నియోజకవర్గం కన్వీనర్ చల్లపల్లి కోటేశ్వరరావు లు మంగళవారం రేపల్లెలో నిర్వహించిన సమావేశంలో తెలియజేశారు. రాష్ట్రంలో 85 లక్షలు కలిగిన మాలల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసేందుకు రాజకీయ పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు తీర్పుపై అంబేద్కర్ యువజన సంఘాలు మాల విద్యార్థులు యువతను మరియు విద్యావంతులను చైతన్యం చేసేందుకు ఈ సదస్సును నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సదస్సుకు ప్రధాన వక్తగా గత 30 సంవత్సరాల నుంచి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నేటి విభజన ఆంధ్ర ప్రదేశ్ వరకు ప్రజా పోరాటాలు న్యాయ పోరాటాలు చేస్తున్నటువంటి మాల మహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకటరావు ప్రధాన వక్తగా విశిష్ట అతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్ కుమార్ మరియు వివిధ రంగాలలో ప్రాతినిధ్య ఊహించినటువంటి మాల ప్రతినిధులను అతిథులుగా ఆహ్వానించు చున్నందున మాలలు అధిక సంఖ్యలో తరలివచ్చి మాలల చైతన్య సదస్సును జయప్రదం చేయాలని కోరారు. సదస్సుకు సంబంధించినటువంటి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు యన్నం సురేష్ జై భీమ్ రక్షణ సేన అధ్యక్షులు పేర్లి మోజస్ న్యాయవాది కొనకాల ప్రసాద్ పంతగాని కనకరత్నం తదితరులు పాల్గొన్నారు...

## ఆధార్ కార్డులు లేని ఎస్టీలకు కార్డులిచ్చేందుకు చర్యలు

రేపల్లె (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు రేపల్లె మండలం లో గల అన్ని గ్రామపంచాయతీల్లో ఆధార్ కార్డు లేని యానాది కులాలకు చెందిన వారందరికీ పెనుమూడి, చాటగడ్డ, విశ్వేశ్వరం, బొబ్బర్లంక, చోడయ ఈపాలెం, కైతే పల్లి, రాజు కాలవ, లంకే వాని దిబ్బ, నిర్మల్ నగర్ గ్రామాలలో గ్రామ రెవెన్యూ అధికారులు మరియు సచివాలయ సిబ్బంది ఆధార్ కార్డు లేని వారి వివరాలను సేకరించి గ్రామ పెద్దలతో పంచినామా నిర్వహించి డాక్యుమెంటేషన్ చేయడమైనది. తాసిల్దార్ రేపల్లెలోని క్యాంపు నిర్వహిస్తున్న అన్ని గ్రామాలను సందర్శించడమైనది. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యక్తి గుర్తింపు కోసం ఏర్పాటు చేసిన ఆధార్ కార్డు ప్రతి ఒక్కరికి ఉండాలని అవిలేని ఎడల ప్రభుత్వ పథకాలు ఏవి వారికి రావని పిల్లల చదువులకు కూడా ఆటంకం ఏర్పడుతుందని, రేషన్ కార్డు కూడా వచ్చే పరిస్థితి ఉండదని పెన్షన్లు పొందలేరని కావున తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరే రాంబాబు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రైవేట్ విద్యుత్ కార్మికునికి ఆర్థిక సాయం

రేపల్లె (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : మండలంలోని పెనుమూడి పంచాయతీ శివారు రావిఆనంతరం గ్రామం పిల్లి.శేఖర్ కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుడు ఆనారోగ్యంతో గత సెప్టెంబర్ 22 నా మరణించిన నేపథ్యంలో కుటుంబాని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికలా యూనియన్ మంగళవారం సీఐటీయూగా పరామర్శించి తోటి కార్మికుల ద్వారా 21500 ఆర్థికసహాయం అందించటం జరిగింది..పిల్లి.శేఖర్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుడు కుటుంబాన్ని ఆదుకోవటానికి ఇంటిలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని తెనాలి డివిజన్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల అధ్యక్షులు బొర్రా.సురేష్ మరియు సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ డిమాండ్ చేశారులి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులు చనిపోతే వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని కావున ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవడానికి ముందుకు రావాలని మానవతా దృక్పథంతో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు యూనియన్ నుండి కె.అంబేద్కర్, గోవర్ధన్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు...

## నియోజకవర్గంలో 980 లక్షలతో71 సిసి రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు

### ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు పల్లె పండుగ కార్యక్రమం

రేపల్లె (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకము నిధులు 2024 - 2025 ఆర్థిక సంవత్సరం లో సుమారు 4500 కోట్ల రూపాయలతో రాష్ట్రములోని వివిధ గ్రామాలలో సిమెంట్ కాంక్రీట్ రోడ్లు, సిమెంట్ డ్రైన్ లు, స్మశానవాటికలకు కాంపౌండ్ వాల్ నిర్మాణము తదితర పనులకు మంజూరు చేయడమైనది. ఈ పనులకు శంకుస్థాపన కార్యక్రమము (భూమి పూజ) తేదీ 14 -10 -2024 నుండి 20 -10 -2024 వరకు మన పల్లెల్లో ఒక పండుగ వాతావరణం లో చేపట్టుటకు గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు పిలుపునిచ్చి ఉన్నారు.దానిని “పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు”లి గా నామకరణం చేయుట జరిగినది. సదరు కార్యక్రమమును మన రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గంలోని రేపల్లె, నిజాంపట్నం, నగరం, చెరుకుపల్లి మండలములలోని గ్రామాలలో రూ.980 లక్షల నిధులతో మంజూరైన 71 పనులకు గౌరవ ప్రజాప్రతినిధులు, సర్పంచులు మరియు ప్రజలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చెయ్యవలసినది గా కోరుచున్నాము. అని తెలియజేశారు

## అంగన్వాడీ కేంద్రాల్లోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

రేపల్లె **(అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :** అంగన్వాడీ సెంటర్ నిర్వహణకు తీసుకువచ్చిన యాప్ లన్నీ కలిపి ఒకే యాప్ మార్చాలని ,ఫోన్ లు పని చేయకపోవటం వల్ల కెవైసి అవ్వటంలేదని ..రికార్డు వర్క్ తగ్గించాలని, 7నెలల నుండి 6సంలోపు పిల్లలకు ఎఫ్ఆర్ఎస్ రద్దుచేయాలని కోరుతూ రేపల్లె ఐసీడీఎస్ సిడిపీఓ ఏం.సుచరిత గారికి ఏపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ గా వినతిపత్రం అందచేయటం జరిగింది ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సీహెచ్. మణిలాల్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షరాలు కె.ఝూన్సీ గారు మాట్లాడుతు అంగన్వాడి కేంద్రాలలో నిర్వహణలో అనేక సమస్యలు వస్తున్నాయా, సెంటర్ నిర్వహణకు లబ్ధిదారుల లిస్టును నమోదు చెయ్యటానికి పోషణా ట్రాకర్ యాప్ బాలసంజీవిని యాప్లో నమోదు చేస్తున్నాం, మరియు గర్భిణీలు, బాలింతలకి ఏఎఫ్ఆర్ఎస్ ద్వారా టిహెచ్ఎర్ అందిస్తున్నపటికి.మరలా 5రకాల రికార్డులు రాయాలని ఒత్తిడిచేస్తున్నారు. ప్రభుత్వం రికార్డులు ఇవ్వలేదు.ఒక్కొక్కరు 1000 నుంచి 1200 రూలు ఖర్చుపెట్టుకొని రికార్డులు కొనుగోలుచేసి రాయడం వలన అంగన్వాడీలకి భారంగా ఉంది.రెండు పనులు చెయ్యడం వలన పనిభారం పెరిగింది.ఫోన్లు సక్రమంగా పనిచెయ్యటంలేదు కొన్ని ప్రాంతాల్లో నెట్ సిగ్నల్స్ లేనందువల్ల యాప్స్ నిర్వహించడానికి ఇబ్బందులకి గురౌతున్నారు.కొత్తగా 7నెలల నుండి 6 సంలలోపు పిల్లలకు ఫోటోలు తీసి ఫుడ్ ఇవ్వాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు.ఇలా రకరకాల పనులవలన ప్రీస్కూల్ దెబ్బతింటుంది.కావున 42 రోజుల సమ్మెకాలంలో అంగీకరించిన విధంగా అన్నియాప్స్ కలిపి ఒకేయాప్ గా మార్పుచేయాలని,రికార్డువర్క్ తగ్గించాలని,పిల్లలకు ఫోటోలు తీయాలనే నిబంధన తొలగించాలని సమస్యలు పరిష్కారం పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సెక్టార్ లీడర్లు ఎన్ కృష్ణకుమారి కే.రత్నకుమారి,డీ.జ్యోతి,బి. రజని,శివనాగాలు తదితరులు పాల్గొన్నారు...

## దుర్గమ్మ సన్నిదిలో రెవిన్యూ మంత్రి అనగాని



రేపల్లె **(అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :**కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యపసాద్ తెలిపారు. దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని విజయవాడ ఇంద్రీలాద్రి పై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనాలు, మధ్య అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో కనకదుర్గమ్మ అమ్మవారికి శేష వస్త్రాలు అందజేసి ప్రత్యక పూజలు చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని ఆరవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో అలంకరించి పూజలు చేశారు. ఉత్సవాల సంధర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తులకు ఏర్పాటు చేసిన క్యూ లైన్ ల లో అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.



## జిల్లాలోని వికలాంగులకు అక్టోబర్ మాసమునకు సంబంధించి సదరం క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి**(అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :** తాండూరు ప్రభుత్వ హాస్పిటల్ నందు అక్టోబర్ 10న శారీరక అంగవైకల్యం గల ( ఓ హెచ్ ) 60 మందికి, 14 న బుద్ధి మాంద్యం గల ( ఎం ఆర్ ఎమ్ఐ ) 50 మందికి, 24 న శారీరక అంగవైకల్యం గల ( ఓ హెచ్ ) 60 మందికి, 28 న బుద్ధి మాంద్యం గల ( ఎం ఆర్ ఎం ఐ ) 50 మందికి, 30 న వినికిడి లోపం గల ( హెచ్ ఐ ) 60 మందికి క్యాంపులు నిర్వహించి పరీక్షలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు అక్టోబర్ 10 న శారీరక అంగవైకల్యం గల ( ఓ హెచ్ ) 60 మందికి, 18న చూపులేని ( వి ఐ ) 50 మందికి, 24 న బుద్ధి మాంద్యం గల ( ఎం ఆర్ ఎం ఐ ) 50 మందికి, 29 న శారీరక అంగవైకల్యం గల ( ఓ హెచ్ ) 60 మందికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇదివరకు సదరం సర్టిఫికెట్ పొంది సర్టి ఫికేట్ కాల పరిమితి అయి పోయిన వారితో పాటు కొత్తగా స్లాట్ బుక్ చేసు కొన్న వారితో సహా 500 మందికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.

## డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు



రేపల్లె **(అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :** సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా ఏ. శ్రీనివాసరావు మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సాధారణ బదిలీలలో భాగంగా రేపల్లెకు డిఎస్పీగా వచ్చినట్లు చెప్పారు. ఇక్కడ స్థానిక పరిస్థితులను అవగాహన చేసుకుని సిబ్బంది సూచనలు ఉన్నతాధికారుల సలహాల మేరకు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని చెప్పారు. విధి నిర్వహణలో ప్రజలతో మమేకమై స్నేహపూర్వక పోలీస్ విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తానని తెలిపారు. సమాజంలోని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, ప్రజలకు సంబంధించిన హక్కుల విషయంలో పారదర్శకంగా వ్యవహరించి న్యాయం చేస్తామన్నారు. నేరాలు వాటి నియంత్రణ.. లా అండ్ ఆర్డర్ ను సమర్థవంతంగా నిర్వహించి మంచి పోలీసు అధికారిగా గుర్తింపు తెచ్చు కుంటానని చెప్పారు. కార్యక్రమంలో డివిజన్ స్థాయిలోని సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కి ఘన స్వాగతం పలికిన చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి చేవెళ్ల **(అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :** తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్.గడ్డం ప్రసాద్ కుమార్ విదేశీ పర్యటన ముగించుకొని రాష్ట్రానికి వచ్చిన సందర్భం లో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో ఘన స్వాగతం పలుకుతూ శాలువా తో సత్కరించి పుష్ప గుచ్చం తో శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ మరియు వీరితో పాటు పాల్గొన్న రాష్ట్ర , జిల్లా శంకర్ పల్లీ మండలం , షాబాద్ మండలం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్లు , వర్కింగ్ ప్రెసిడెంట్ లు , చైర్మన్ లు భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని స్వాగతం పలికారు......

## కమీషనరేట్ పరిధిలోని విధ్యార్థిని విధ్యార్థులకు, యువతకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం.....

-పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్.....



రామగుండం **(అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :** శాంతి భద్రతల, సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు " పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో ఆసక్తి గల యువతక ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తీసిన (3) ఫోటోలు,తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ.తేదీ సాయంత్రంలోగా ,కమీషనరేట్ పోలీస్ కార్యాలయంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ బయోలాజికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం లేదా, పోలీస్ పిఆర్వో కి అందజేయాలన్నారు. ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు, 10 8 సైజ్ ఫోటోలను ,షార్ట్ ఫిలింను పెన్ డ్రైవ్ లో మీ యొక్క పూర్తి వివరాలతో అందజేయలని, కమీషనరేట్ స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను, ఫోటోలను రాష్ట్ర స్థాయి పోటీల గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుందన్నారు.మరిన్ని వివరాల కోసం 8712656596, 8712656587 నెంబర్ల ద్వారా సంప్రదించాలన్నారు.

## హర్యానా రాష్ట్రంలో బిజెపి గెలుపు పై అమరచింతలో సంబరాలు



అమరచింత వనపర్తి జిల్లా **(అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :**హర్యానా రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం పట్ల మంగళవారం అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని బిజెపి నగర శాఖ నాయకులు పాత బస్టాండులో మంగళవారం సాయంత్రం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు భాస్కర్, రాజు ,మరాటి అశోక్ కుమార్ ,నరాల నారాయణ మాట్లాడుతూ మూడవసారి (హ్యాట్రిక్) అధికారం చేపట్టడం సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రధాని మోడీ పాలనపై ఆ రాష్ట్ర ప్రజలకు నమ్మకమే ఈ విజయానికి నిదర్శనం అన్నారు. మూడవసారి అధికారం చేపడుతున్న స నేపథ్యంలో హర్యానా రాష్ట్ర ప్రజలకు బిజెపి కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. అనంతరం అమరచింత బిజెపి నగర శాఖ ఆధ్వర్యంలో భాన సంచ కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు .జమ్ము కాశ్మీర్ లో కూడా బిజెపికి ఒంటరిగా పోటీ చేసి అత్యధిక సీట్లు సంపాదించడం జరిగిందని ఇక తెలంగాణలో కూడా బిజేపీ పార్టీ అధికారంలోకి వస్తదని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నగర శాఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలుగకుండా వారు పండించిన పత్తి పంట ను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలి..!!

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **(అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :** వికారాబాద్ కలెక్టరెట్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కలెక్టర్ కార్యాలయం నందు పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులు, ట్రేడర్లతో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ ముందస్తు చర్యల్లో బాగంగా అన్ని రకాల ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా లో సుమారుగా 2ల క్షల మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, 2024-25 సీజన్ పత్తి కొనుగోలు ప్రారంభం కానున్న దృష్ట్యా జిన్నింగ్ మిల్లులు వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలనీ ఆదేశించారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రమానికమని, రైతులందరు తమ బ్యాంకు అకౌంట్ ఖాతా లను ఆధార్ తో అనుసంధానం చేసికునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్ లైన్ లో ఫీడు కాని రైతుల లిస్టు కు ఏ ఇ ఓ సర్టిపై చేస్తే ఆన్ లైన్ దృవీకరణ ఇవ్వాల్సి ఉంటుందని, నకిలీ దృవీకరణ సర్టిఫికేట్ లు జారి చేస్తే కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం



గ్రేడ్ వన్ కు మద్దత్తు దర రూ 7521 /-లు ,గ్రేడ్ -2 రకానికి రూ 7121/- ప్రతి క్వింటాలు కు మద్దత్తు దార నిర్ణయి ంచడం జరిగిం దన్నారు. ప్రత్తి పత్తి మిల్లు వద్ద ముందస్తు గా తూకం యంత్రాల పని తీరును పరిశీలించుకోవాలని, తూనికలు కొలతల శాఖ అధికారులకు ఆదేశించారు. అగ్ని ప్రమాధాలు సంభావించకుండా ఫైర్ శాఖ ఏర్పాట్లు చేయాలనీ సూచించారు. పోలీస్, రవాణా అధికారులు ట్రాఫిక్ సమస్యలు తేలేత్త కుండా జిన్నింగు మిల్లుల వద్ద తగు ఏర్పాట్లు చేయాలనీ, పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖ ల అధికారులు రైతుల కోసం పని చేయాలన్నారు. ప్రభుత్వ సెలవు దినాలలో రైతులు ఎవ్వరు కుడా జిన్నింగ్ మిల్లులకు పత్తి ని తీసుకురాకుడదని ఈ సందర్భంగా తెలిపారు. సమావేశం లో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, మార్కెటింగ్ అధికారి సారంగపాని, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, అడిషనల్ ఎస్ పి రావీందర్ రెడ్డి, సి సి ఏ బ్రాంచ్ మేనేజర్ , విద్యుత్, రవాణా, పోలీస్, అధికారులు, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కు పాదం మోపాలి: కుతుబ్



అమరచింత వనపర్తి జిల్లా **(అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :** వనపర్తి జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగంపై అధికారులు ఉక్కు పాదం మోపాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కుతుబ్, అధ్యక్షులు ఎత్తం మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి ఆఫీస్ లో విలేకరులతో మాట్లాడారు. గంజాయి, కొకైన్, నల్ల మందు, ఫెరాయిన్ తదితర మాదకద్రగ్యాలకు యువత విద్యార్థులు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. వనపర్తి పట్టణంలో గతంలో గంజాయి పట్టుబడ్డ సందర్భాలు ఉన్నాయన్నారు. వీటివల్ల అనర్థాలను యువత విద్యార్థుల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పేరెంట్స్, యువజన, విద్యార్థి సంఘాల ద్వారా యువతలో చైతన్యం కలిగించాలన్నారు. జిల్లా కేంద్రంలో కేజీ నుంచి పీజీ వరకు ఉన్నత విద్యాసంస్థలు ఉన్నాయని వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ఏఐవైఎఫ్ నాయకులు అన్మగాళ్ల రమణ, విష్ణు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గం మండలం లోని రైతు వేదిక లో జరిగిన కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిన కార్యక్రమాన్ని నిర్వహించి చెక్కులు అందజేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్......



రామగుండం **(అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :**అంతర్గం మండలం లోని రైతు వేదిక లో జరిగిన కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిన కార్యక్రమాన్ని నిర్వహించి చెక్కులు అందజేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్. అంతర్గం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మొత్తం 102 చెక్కులు 1,02,11,832 కోటి రెండు లక్షల పదకొండు వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. ఆకెనపల్లి 6 చెక్కులు మొత్తం రూ,600696, ఆంతర్గం చెక్కులు 3 మొత్తం రూ,300348 బ్రమనపల్లి చెక్కులు 10 మొత్తం రూ,1001160, ఎగ్లాస్పూర్ లో 6చెక్కులు మొత్తం రూ 600696, గొలివాడా లో 3 చెక్కులు మొత్తం రూ,300348, కుందన్ పల్లి లో చెక్కులు 11 మొత్తం రూ 1101276, లింగపూర్ లో 11చెక్కులు మొత్తం రూ, మద్రియాల చెక్కులు 2 మొత్తం రూ 200232, మూర్మూర్ చెక్కులు 7 మొత్తం రూ 700812,పోటీయాల లో 13 చెక్కులు మొత్తం రూ 1301508, రాయదండి లో చెక్కులు 17 మొత్తం రూ 1701972, సోమానపల్లి లో చెక్కులు 7 మొత్తం రూ 700812 మరియు ఎల్లంపల్లి చెక్కులు 6 మొత్తం రూ 600696 ఈ సందర్భంగా మాట్లాడుతూ, మొన్నటి వరకు వివిధ ఎన్నికలు ఉండడం వలన పాలన మొదలు కాలేదు ఇప్పటి నుంచి మండల , గ్రామాల నాయకులు మీరు అందరూ ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్న, లేదా వారు దేనికైనా ఇబ్బందులు పడితే నేరుగా అధికారుల దృష్టికి తీసుకొని రండి ఒక్కవేల వారు ఏదైనా కారణాల వలన నిర్లక్ష్యంగా ఉంటే నా దృష్టికి తీసుకొచ్చి ఆ సమస్యలకు పరిస్కారం పొందవచ్చు అని అన్నారు.నియోజకవర్గంలోని ప్రజలకు ఏ ఆపద వచ్చిన నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాల కన్నా ,తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందు ఉండే దిశలో వెళ్తున్నారు అని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం రామగుండం నియోజకవర్గం జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని పేదవారికి అందులో చూడాలి, రామగుండం నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ పథకాలు చేరువగా ఉంటాయి, మీరు అధైర్య పడద్దు ధైర్యంగా ఉండండి అని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్ లు, వివిధ గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి దేవి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి



నందలూరు, **(అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :** మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6 వ రోజు మంగళవారం రాత్రి శ్రీ మీనాక్షి దేవి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పురోహితులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ, ఆలయ అర్చకులు చెరుకుముడి మృత్యుంజయ రావు ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, చండీ పారాయణం,నిర్వహించారు. సాయంత్రం మహిళలు సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తమ మొక్కలను తీర్చుకున్నారు. ఆలయ నిర్వహకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. రాత్రి ఉదయదారులుగా గెలివి నాగరత్నం శెట్టి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అనంతరం అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యంబలూరు నరసింహ ప్రసాద్, మంచికంటి నారాయణ, యువజన సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు భూపాలం సునీల్ కుమార్, గెలివి లోకేష్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7 వ రోజు బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి రాత్రి సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం మూలా నక్షత్రం సందర్భంగా బిందె సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు.

## ప్రకృతికే అందం మన బతుకమ్మ ఆటలు పాటలు సంబరమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి**(అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా అధికార యంత్రాంగం బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గౌరీమాత పూజ నిర్వహించి బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఎ , డి డబ్ల్యు ఓ అధికారుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యక్రమం లో పాల్గొని , మహిళా ఉద్యోగులు స్వయంగా బతుకమ్మలను పేర్చి ఆయా శాఖల నుండి ఉద్యోగుల అందరితో కలిసి బతుకమ్మలను తీసుకొచ్చిన బతుకమ్మలతో పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ లయబద్ధంగా కాలు కలిపి ఆడుతూ సందడి చేసి కలెక్టరేట్ కు ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ బతుకమ్మల వద్దకు వెళ్లి మహిళలతో బతుకమ్మ ఆట ఆడి బతుకమ్మ ఉత్సవానికి మరింత ఊపును తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరమని ఇలాంటి బతుకమ్మ పండుగను కలెక్టర్ కార్యాలయంలో ఇంత ఆనందంగా జరుపుకోవడం ఈ కార్యక్రమంలో మహిళ ఉద్యోగులు ఆనందంగా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని కలెక్టరేట్ కు కొత్త శోభను తీసుకువచ్చారని అన్నారు. అదేవిధంగా జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సమస్తలు) సుదీర్ డిఆర్డీఓ శ్రీనివాసులు కృష్ణవేణి , డి పి ఆర్ ఓ చెన్నమ్మ, సరోజ , డ్వాక్ర గ్రూప్ మహిళలు , ఇతర శాఖల జిల్లా అధికారులు, అన్నిశాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి మున్సిపాలిటీకి రామతీర్థం సాగర్ నీరు

### చినారికట్ల వద్ద పంప్ హౌస్ ను పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి



కనిగిరి **(అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :** రామతీర్థం సాగర్ నీరు కనిగిరి మున్సిపాలిటీకి నెల రోజుల్లో రానున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు . చినారికట్ల వద్ద గల పంప్ హౌస్ ను ఆయన మంగళవారం పరిశీలించారు.గత 3-4 ఏళ్లుగా కనిగిరి మున్సిపాలిటీకి సాగర్ నీటి సరఫరా నిలిచిపోయింది.ఇది వరకు సాగర్ నీరు దర్శి కెనాల్ నుంచి చినారికట్ల పంప్ హౌస్ ద్వారా కనిగిరి మున్సిపాలిటీకి నీటి సరఫరా జరిగేది గత కొన్నేళ్లుగా ఈ పథకం నిలిచిపోగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి దృష్టి సారించారు.ఇప్పుడు చినారికట్ల వద్ద గల పంప్ హౌస్ మోటార్స్ మరియు పైప్ లైన్ పనులు చేపడుతున్నారు.నూతనంగా రెండు మోటార్లు ఏర్పాటు చేశారు.చినారికట్ల పంప్ హౌస్ మరియు పైప్ లైన్ పనులు పూర్తి అయితే కనిగిరి మున్సిపాలిటీకి సాగర్ నీరు సరఫరా జరుగుతుంది ఆయన తెలిపారు

# ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి

## హనుమంతునిపాడు ఎస్సై కే. మాధవరావు



కనిగిరి (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హనుంతునిపాడు ఎస్సై కే. మాధవరావు అన్నారు. ఆయన హనుమంతునిపాడు హాజీపురం క్రాస్ రోడ్డు వద్ద పలు వాహనాలను తనిఖీచేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని లేని యడల వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిభందనలు పాటించి ప్రమాదాలు నివారణకు కృషి చేయ్యానలని తెపారు. ఈ తనిఖీలలో ఎస్సై తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లోని అంశాల పై గ్రామసభ!



నార్పల, (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రం లోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లోని అంశాల పై గ్రామసభ గ్రామ ఉప సర్పంచ్ గవ్వల శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లోని అంశాల పై గ్రేడ్ -1 పంచాయతీ సెక్రటరీ శ్యామల గ్రామప్రజలకు పలు సూచనలు తెలియజేసారు. అలాగే గ్రామపంచాయతీలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. శైలజా రాణి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి 13,326 గ్రామసభలు నిర్వహించి గిన్నీస్ బుక్ అఫ్ ది వరల్డ్ సాధించడం ఒక గొప్ప విషయమని ప్రస్థావించారు. నార్పల మండల రమేష్ రామారావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లోని అంశాలలో కొన్ని రాజీలేని అంశాలు, ఉపాధి హామీ కూలీల హక్కుల గురించి గ్రామ ప్రజలకు తెలియజేసారు. మహిళలకు పురుషులకు సమాన పనికి సమాన వేతనం ఉందని, సంవత్సరంలో 100 రోజుల పని ప్రతి కుటుంబానికి ఉంటుందని తెలియజేశారు టేకు చెట్ల పెంపకం, ఎర్రచందనం చెట్ల పెంపకం, యంత్ర పరికరాల అవసరం లేని పనుల గురించి తెలియజేసారు. గ్రామ ఉప సర్పంచ్ శ్రీరాములు మాట్లాడుతూ పంచాయతీలో నమోదైన ప్రతి కుటుంబం జాబ్ కార్డు పొందవచ్చని, అలాగే జాబ్ కార్డు పొందడం లో ఏ ఒక్క రూపాయి ఎవరికి చెల్లించకుండా ఉచితంగా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ కొత్తమిద్ది నాగభూషణం, పంచాయతీ సెక్రటరీలు పరశురాం, శ్రీనివాసులు, పంచాయతీ కార్యాలయాల సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, లు, ఉపాధి హామీ కూలీలు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# చలో హన్మకొండ కలెక్టరేట్ ముట్టడికి పెద్ద ఎత్తున కదలి రండి

## మాట్ల వెంకటస్వామి మాదిగ



(అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగల సత్తా తెలియాలి. ఉద్యోగనియామకాల్లో మాదిగల వాటా రావాల్సిందే. నిండు అసెంబ్లీలో సుప్రీంకోర్టు తీర్పు స్వాగతించిన ముఖ్యమంత్రి వర్గీకరణ లేకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడం ముమ్మాటికి మాదిగలను, మాదిగ ఉపకులాలను మోసం చేయడమే. దీనికి నిరసనగా రేపటి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని,రేవంత్ రెడ్డి మోసాన్ని ఎండగడదాం ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కనుసన్నల్లోనే ముఖ్యమంత్రి. రాష్ట్రంలో మాదిగలను అణచివేయడానికి రేవంత్ రెడ్డి కుట్ర.కుట్రలను తిప్పి కొట్టాలే. మనవాటా మనం సాధించుకోవాలే.ఇందుకోసం అన్నా, మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎలాంటి త్యాగాలకైనా వెనుకాడం . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖబడ్దార్.మాదిగలతో పెట్టుకున్నోడు ఎవ్వడు చరిత్రలో నిబడలేదు బాగుపడలేదు.నీ పతనం కూడా మాదిగల నుండే ఆరంబం అవుతుంది.రండి తరలి రండి, రేపు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యక్రమంలో కల్సుకుందాం. మన మాదిగల సత్తా చాటుదాం. సామాజిక ఉద్యమ నమస్కారాలతో ఎం ఎస్ పి హనుమకొండ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, మట్ల వెంకటస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి లు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నక్క సునీల్ మాదిగ,రేణికుంట్ల బిక్షపతి మాదిగ రాష్ట్ర నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ మాడుగుల హిమ్రా,ఎమ్మార్పీఎస్ సీనియర్ కళాకారుడు, వారికిల్ల సదానందం మాదిగ, మాడుగుల ప్రభుదాస్ మండల నాయకులు,గూటం కోటి,ఎం ఇఎఫ్ నాయకులు పచ్చ నూరి కర్ణాకర్, అంబేద్కర్ సంఘ నాయకులు జయరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు కమలాకర్,మాడుగుల జయకర్, కడారి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం



నార్పల (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : భాగంగా హెచ్ శోధన పల్లి మరియు గంగనపల్లి గ్రామాలను సందర్శించడం జరిగినది ఈ కార్యక్రమంలో మొక్కజొన్న పంట మరియు రబీ కాలములో వేయు వేరు శనగ మీద పంటలో ఏ విధంగా సస్యరక్షణ చేయాలని అవగాహన కల్పించడం జరిగినది అలాగే భూసార పరీక్ష పత్రాల మీద రైతులకు అవగాహన ఏర్పరచడం జరిగినది భూసార పరీక్షల ద్వారా ఎరువుల వాడకం జరగాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు డైరెక్టర్ ఆత్మ, అనంతపురం శ్రీ మద్దిలేటి , రైతు శిక్షణ కేంద్రం, అనంతపురం సహాయ వ్యవసాయ సంచాలకులు, శ్రీమతి శైలజ కుమారి సహాయ వ్యవసాయ సంచాలకులు, తాడిపత్రి డివిజన్ శ్రీ ఎం చంగల్ రాయుడు , మండల వ్యవసాయ అధికారి, సి చన్న వీరస్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి, గా.రాము, గ్రామ వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన సుశీల , గంగనపల్లి పంచాయతీ సర్పంచ్ శ్రీ కుల్లాయి రెడ్డి గారు మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది. సి చన్న వీరస్వామి మండల వ్యవసాయ అధికారి నార్పల మండలం.



# సింగరేణీయులకు దుర్గమ్మ తల్లి దీవెనలు ఉండాలి.....

## గుర్తింపు సంఘం ఏఐటీయుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.....



రామగుండం (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిడికె 2వ ఇంక్లైన్ లో జరిగిన అన్న ప్రసాద కార్యక్రమం లో పాల్గొన్న ఏఐటీయుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య కి జిడికె 2వ. ఇంక్లైన్ టెంపుల్ కమిటి ఆద్వర్యంలో స్వాగతం పలుకుతూ, శాలువా కప్పి అమ్మ వారి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా సీతారామయ్య దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం సింగరేణీయులందరికి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉండాలని, పది కాలాల పాటు సింగరేణి మనుగడ కొనసాగాలని ఆయన అమ్మవారిని కోరడం జరిగిందని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, పిట్ సెక్రటరీ పర్లపెల్లి రామస్వామి, నాయకులు మిట్ట శంకర్, పులి రవి, పొన్నాల వెంకటయ్య, పెద్దెల్లి శంకర్, మడ్డి కిరణ్, గంగారపు హరీష్ తో పాటు టెంపుల్ కమిటి సభ్యులు ఉన్నారు.

# సింగరేణి మనుగడ కొనసాగాలంటే కొత్త గనులు రావాలి....

## గుర్తింపు సంఘం ఏఐటీయుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్....




రామగుండం (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : తెలంగాణ లో సింగరేణి మనుగడ కొనసాగాలంటే కొత్త గనులు రావాలని, కొత్త గనుల ఏర్పాటు కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి పోరాటం చేస్తుందని గుర్తింపు సంఘం ఏఐటీయుసి అధ్యక్షులు కొరిమి రాజ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే వన్ సి.హెచ్.పి లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. సింగరేణి లో ప్రస్తుతం ఉన్న గనులు ఇంకో పది, పదిహేను సంవత్సరాల పాటు కొనసాగుతాయని, భవిష్యత్తులో కొత్త గనులు రాకుంటే సింగరేణి మనుగడ కొనసాగడం కష్టమని ఆయన అన్నారు. సింగరేణి లో కొత్త గనుల ఏర్పాటు కోసం ఏఐటియుసి పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. సింగరేణి లో కార్మికులు ఎన్నో రకాల ఆర్థిక బెనిఫిట్స్ ఐన దీపావళి బోనస్, లాభాల్లో వాటా, దసరా అడ్వాన్సు, ఇంక్రిమెంట్ లు, ఇన్సెంటివ్ లు పొందుతున్నప్పటికిని, కొత్త గనులు రాకుంటే ఇవన్నీ ఉండవని ఆయన అన్నారు. లాభాల్లో వాటా ప్రకటన విషయంలో ఎవరు ఎన్ని మాట్లాడినా వాటిని కార్మికులు పట్టించుకోవద్దని, ఎందుకంటే దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థ లో లేని హక్కు ను పోరాడి సాధించింది ఏఐటియుసి అని ఆయన అన్నారు. కార్మికుల కు నష్టం జరుగుతె ఏఐటియుసి ఊరుకోదని ఆయన అన్నారు. సింగరేణి లో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్, టిబిజికెఎస్ లు కార్మికులకు మేలు చేసిందేమీ లేదని, 2015 లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎం.ఎం.డి.ఆర్ చట్టానికి బి.ఆర్.ఎస్ పార్లమెంటు సభ్యులు మద్దతు ఇవ్వడం వల్ల కోట్ల రూపాయలు ఖర్చు చేసి గుర్తించిన బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు వారికి ఇస్తే, వాటిని ప్రారంభించే పరిస్థితి లేదని ఆయన అన్నారు. సంస్థ గుర్తించిన గనులను సింగరేణి కి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సంస్థ కు చెందిన 29 వేల కోట్ల రూపాయలు బకాయిలు గత ప్రభుత్వం చెల్లించలేదని, ప్రస్తుత ప్రభుత్వం కూడా 4వేల కోట్ల రూపాయలు బకాయి ఉందని, దీని వల్ల సింగరేణి లో గనుల విస్తరణ, ప్రతి నెలా వేతనాలకు యాజమాన్యం ఇబ్బందులు పడుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి బాకీ ఉన్న 33 వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు దసరా పండుగ ముందస్తు గా శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, బ్రాంచి కోశాధికారి ఎస్ వెంకట్ రెడ్డి, డిపార్ట్మెంట్ కార్యదర్శి బండి మల్లేశ్, నాయకులు దొంత సాయన్న, మానాల శ్రీనివాస్, కారంపూడి వెంకన్న, బలుసు రవి, నాగేంద్ర కుమార్, బుడిమె సమ్మయ్య, జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోవు పూజ కార్యక్రమం




రాజవొమ్మంగి, (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) :అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో మంగళవారం పురోహితులు పుల్లబట్ల వెంకట రమణ మూర్తి ఆధ్వర్యంలో స్థానిక భవాని భక్తుల చే గోవు పూజ ఘనంగా చేయించడం జరిగింది ఈ పూజలో 20 మంది దంపతులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గోవు పూజ విశేషాలు వివరిస్తూ మన సనాతన హిందూ ధర్మంలో ఆవు (గోవు ) అంతర్భాగమై ఉన్నదని,మానవునికి ఆవుకు అవినాభావ సంబంధం కలిగి ఉందన్నారు గోవుకు ప్రదక్షిణ చేసినట్లు ఐతే సాక్షాత్తు ఈ భూమికి ప్రదక్షిణ చేసినంత ఫలితం దక్కుతుందని గోవు నందు సకల దేవతలు నిలిచి యున్నారని ఆవు పాలలో సరస్వతి దేవి యున్నదని అన్నారు విద్యార్థులకు ఆవు పాలు పట్టిస్తే వారికి విద్యా బుద్దులతో పాటు అభివృద్ధి చెందుతాయని ఆవు పేడతో ఇంటిని శుభ్రం చేయుట ద్వారా క్రిమి కీటకాలు నశించి ఆరోగ్యం సమాకూరుతుందని, గోవు పాలు అమృతం తో సమానమని చెప్తూ నిత్యం గోవు పూజ చేస్తే చాలా మంచి ఫలితాలు ఉంటాయని ఆయన తెలియజేశారు ఈకార్యక్రమంలో స్థానిక భవానీలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

# లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాత



అమరచింత వనపర్తి జిల్లా (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నా. పట్టణంలోని విగ్నేశ్వర నగర్ శ్రీకృష్ణ నగర్ లలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణ నగర్ లో వెలసిన దుర్గామాత మంగళవారం భక్తులకు లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. విగ్నేశ్వర నగర్ మండపం వద్ద భక్తులు అమ్మవారికి పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో మండపాల్లో దుర్గామాతను ప్రతిష్టించి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.



# 2 రేషన్ వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు.



పొన్నూరు (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు ప్రాంతంలో మంగళవారం అక్రమంగా రేషన్ బియ్యాన్ని ప్రభుత్వ రేషన్ వాహనాల్లో తరలిస్తుండగా స్థానికుల సమాచారం మేరకు పట్టణ పోలీసులు రెండు వాహనాలను స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించారు. అక్రమంగా రేషన్ తరలిస్తున్న వారు ఎవరు?.. దీని వెనక ఎవరి హస్తముంది.. అని పోలీసులు విచారిస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# మద్యం మత్తులో ఏటీఎంలో ఘర్షణ అద్దాలు ధ్వంసం

## విచారణ చేపట్టిన ఎస్సై సురేష్



అమరచింత వనపర్తి జిల్లా (అక్టోబర్ 08 జనం రిపోర్టర్) : మద్యం మత్తులో కొందరు యువకులు సోమవారం అమరచింత పట్టణంలోని ఇండియా 1 ఏటీఎం సెంటర్ లో అద్దాలు ధ్వంసం చేశారు. ఎస్సై సురేష్ తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అమరచింత పట్టణంలోని బిజెపి జండా కట్టకు దగ్గరగా ఉన్న ఇండియా- 1 ఏటీఎంలో కొంతమంది యువకులు మద్యం సేవించి ఘర్షణ పడ్డట్లు స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. ఇందులో ఇద్దరు యువకులు ఉన్నట్లు ఎస్సై అనుమానం వ్యక్తం చేశారు. సిమెంట్ ఇటుకలతో అద్దాలను ధ్వంసం చేసి అక్కడి నుండి పరారైనట్లు స్థానికులు తెలపగా ఈ ఘటనపై విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. కాగా ఇంతవరకు ఇండియా వన్ ఏటీఎం నిర్వాహకులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయలేదని ఎస్ఐ తెలిపారు.

# హర్యానా కొత్త ముఖ్యమంత్రి ఎవరు..



ఎగ్జిట్ పోల్ సర్వేల అంచనాలను తలకిందులు చేస్తూ హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఊహించని విజయం సాధించింది. వరుసగా మూడోసారి రాష్ట్రంలో అధికారం దక్కించుకుని కొత్త ముఖ్యమంత్రి ఎంపికకు కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలోని మొత్తం 90 సీట్లకుగానూ 48 సీట్లు సాధించిన బీజేపీ.. ఐఎన్ఎల్డీ, ఇతరులను కలుపుకుని కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయి. దీనిపై ఢిల్లీలోని బీజేపీ అధిష్టానం దృష్టి సారించింది. అయితే ముఖ్యమంత్రి రేసులో పలువురు ఉన్నప్పటికీ ఇప్పటికే కాషాయదళం ఛాయిస్ క్లియర్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. హర్యానాలో మూడోసారి బీజేపీ గెలుపులో కీలకపాత్ర పోషించిన సీఎం నాయబ్ సింగ్ సైనీనే ఇప్పుడు ముఖ్యమంత్రిగా కొనసాగించాలని, ఇందులో మరో మాటకు తావులేదని బీజేపీ అధిష్టానం చెబుతున్నట్లు సమాచారం. ఓబీసీ వర్గాలకు చెందిన సైనీని ముఖ్యమంత్రిగా నియమించడం వల్లే తాము హ్యాట్రిక్ విజయం అందుకున్నట్లు భావిస్తున్న బీజేపీ.. ఆయనను సీఎంగా కొనసాగించడం ద్వారా ఆయా వర్గాలకు తాము అనుకూలమే అనే మెసేజ్ ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. ఎన్నికలకు సరిగ్గా 200 రోజుల ముందు మనోహర్ లాల్ ఖట్టర్ స్థానంలో అధిష్టానం నాయబ్ సింగ్ సైనీని ముఖ్యమంత్రిగా నియమించింది. దీనిపై అప్పట్లో పార్టీలో భిన్నస్వరాలు వినిపించాయి. ఖట్టర్ వర్గం కూడా సైనీని అప్పట్లో ఆమోదించలేదు. కానీ క్రమంగా అధిష్ఠానం మనసులో ఏముందో తెలుసుకున్న పార్టీ నేతలు సైలెంట్‌గా ఉండిపోయారు. ఇప్పుడు ఎన్నికల్లో ఆ అస్త్రమే పనిచేసింది. త్వరలో శాసనసభాపక్ష భేటీ ఏర్పాటు చేసి సైనీకే మరోసారి అవకాశం ఇవ్వాలని అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# అమరావతి నిర్మాణానికి వేగంగా అడుగులు.



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి నిర్మాణంలో వేగం పుంజుకుంటుందని అందరూ భావించారు.. నిర్మాణానికి అవసరమైన నిధులు లేకపోవడంతో.. సీఎం చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వ సాయం అడిగారు.. కేంద్రంలో టీడీపీ భాగస్వామిగా ఉండటంతో.. కేంద్రం కూడా నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చింది.. ఇందులో భాగంగా.. 15 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు, ఏడీబీ సంసిద్ధత వ్యక్తం చేసాయి. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబునాయుడు.. అమరావతి నిర్మాణానికి అవసరమైన వాటిపై దృష్టి పెట్టారు.. అమరావతికి రోడ్డు, రైలు కనెక్టివిటీ పైన కేంద్రంతో చర్చలు జరుపుతున్నారు..ఇదే విషయంపై మంత్రి గడ్కరీతో సమావేశమై.. ఆయన వద్ద నుంచి కీలక హామీ తీసుకున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ, అమరావతి హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే, అమరావతి-రాయలసీమ జిల్లాల కనెక్టివిటీ సహా రాష్ట్రంలోని పలు ఇతర జాతీయ రహదారుల గురించి చర్చించినట్లు.. అందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.. వైసీపీ హయాంలో మూడు రాజధానుల ప్రతిపాదనతో అమరావతి నిర్మాణం జాప్యం జరిగింది.. అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నారు.. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం ఏపీ రాజధాని అమరావతేనని ప్రకటించి.. దాని నిర్మాణానికి వేగంగా అడుగులు వేస్తోంది.. విశాఖస్టీల్ ప్లాంట్ మీద కూడా సీఎం చంద్రబాబునాయుడు డిల్లీలో కేంద్ర మంత్రి కుమారస్వామిని కలిశారు.. సెయిల్ లో స్టీల్ ఫ్యాక్టరీ విలీన ప్రతిపాదనలపై ఆయనతో చర్చించినట్లు ప్రచారం జరుగుతోంది.. చివరగా ప్రధానితో స్టీల్ ప్లాంట్ వ్యవహారంపై చంద్రబాబు మాట్లాడనున్నారు.. కార్మికుల త్యాగాలతో ఏర్పడిన స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరణ చేస్తే.. ఏపీ ప్రజల మనోభావాలు దెబ్బతినే అవకాశముందని ఆయన ప్రధాని దృష్టికి తీసుకెళ్తున్నారు.. మొత్తంగా చంద్రబాబు డిల్లీ పర్యటనలో అమరావతి నిర్మాణంతో పాటు.. స్టీల్ ప్లాంట్ అంశం గురించి చర్చించినట్లు డిల్లీ వర్గాలు చర్చించుకుంటున్నాయి..

# పంచె ఎగ్గాట్టాల్సింది గుడి మెట్లపై కాదు.. పవన్‌పై రోజా ట్వీట్

పిఠాపురంలో మైనర్ బాలికకు మద్యం తాగించి బలాత్కారం చేయడం స్థానికంగా కలకలం రేపుతోంది. దీనిపై వైసీపీ విమర్శలు ఎక్కుపెట్టింది. ఏపీ ఉప ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో మహిళలకు భద్రత లేదా అంటూ ప్రశ్నింస్తోంది. ఇదే విషయమై వైసీపీ అధికార ప్రతినిధి రోజా కూడా పవన్ కల్యాణ్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపముఖ్యమంత్రి ఇలాకాలోనే మైనర్ బాలికపై దారుణం జరిగితే చర్యలేవంటూ ప్రశ్నించారు. ఈ మేరకు మాజీ మంత్రి రోజా ఎక్స్ వేదికగా పవన్‌కు ట్వీట్ చేశారు. 'పవన్ కళ్యాణ్ అనబడే ఉప ముఖ్యమంత్రి గారూ.. మీరు పంచె ఎగ్గాట్టాల్సింది గుడి మెట్లపై కాదు.. విజయవాడ వరద బాధితుల కోసం!. మీరు ధర్మం ధర్మం అని అరవాల్సింది..నడి రోడ్డు పై కాదు.వైజాగ్ స్టీల్ కార్మికుల కోసం! మీరు గొడవపడాల్సింది మతాల కోసం కాదు నీట మునిగి సాయమందని పేదల కోసం! మీరు కడగాల్సింది మెట్లను కాదుఇసుక లేకుండా చేస్తున్న మీ నాయకుల అవినీతిని ! మీరు దీక్ష చేయాల్సింది %ో% ప్రసాదాల కోసం కాదు రాష్ట్రంలో రాలి పోతున్నఎంతో మంది చిన్న పిల్లల మాన ప్రాణాల కోసం! మీరు ఉపవాసం ఉండాల్సింది%ో% దేవుళ్ల కోసమే కాదు ఎక్కడ చూసినా.. ఆహారం కలుషితమై.. ఆసుపత్రి పాలౌతున్న%ో% విద్యార్థుల కోసం!మీరు బొట్లు పెట్టాల్సింది..గుడి మెట్లకు కాదు..నాడు నేడుని%ో% కొనసాగించి%ో% బాగుపరిచిన .. బడి మెట్లకు! మీరు డిక్లరేషన్ ప్రకటించాల్సింది.. ఇప్పుడు ఏ లోటు లేని%ో% సనాతనం కోసం కాదు.. మిమ్మల్ని నమ్మి ఓట్లేసిన జనాల కోసం! మీరు ఆపసోపాలు పడాల్సింది కొండెక్కడం కోసం కాదు రాష్ట్రం లో క్షీణిస్తున్న శాంతి భద్రతలు అరికట్టడం కోసం! మీరు సంప్రోక్షణ చేయాల్సింది కల్తీ జరిగిందో లేదో తెలియని .. లడ్డూ కోసం కాదు.. ప్రజలకు ఇసుకే దొరకకుండా చేసిన కూటమి నాయకయుల అవినీతి ప్రక్షాళన కోసం! మీరు దృష్టి పెట్టాల్సింది పక్క రాష్ట్రాల నాయకుల మాటపై కాదు.. మీ నియోజకవర్గంలో వికృత చేష్టలకు పాల్పడుతున్న మీ నాయకులపైన..! దేవుడు తమరికి పుట్టుకతో బుద్ధి జ్ఞానం ఇచ్చి ఉంటే దాన్ని కాస్త ఉపయోగించండి పవన్ కల్యాణ్' అంటూ మాజీ మంత్రి ఆర్కే రోజా ట్వీట్ చేశారు.ఇదిలా ఉండగా.. పిఠాపురం ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పిఠాపురం పట్టణానికి చెందిన మైనర్ బాలికపై మాధవపురం చెత్త డంపింగ్ వద్ద నిన్న సాయంత్రం అఘాయిత్యం జరిగిందని తెలిసి చాలా బాధ కలిగిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆ సమయంలో అప్రమత్తమైన స్థానికులు నిందితుణ్ణి పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో ఈ అఘాయిత్యం వెలుగులోకి వచ్చిందని పవన్ తెలిపారు. లేనిపక్షంలో నిందితుడు తప్పించుకోడానికి ఆస్కారం కలిగేదన్నారు. ఈ అమానుష చర్యను సభ్యసమాజంలోని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు.

జనం రిపోర్టర్

సంపాదకీయం

# పీకే కొత్తపార్టీ

(విశ్లేషణ)

రాజకీయపక్షాలకు, నాయకులకు అద్దెబుర్రలుగా పనిచేస్తూ, ఎన్నికల్లో విజయానికి నానా సలహాలూ ఇచ్చే వ్యూహకర్తలే స్వయంగా ఎన్నికలరంగంలోకి దిగితే విజయం వరిస్తుందా? ప్రచారకర్తలుగా, సలహాదారులుగా తెరవెనుకే మిగిలిపోకుండా, తామే స్వయంగా ఏలికలు కావాలన్న ఆశతో వచ్చే ఆ వ్యూహాత్మక నిపుణులను ప్రజలు ఆదరిస్తారా? ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఒక రాజకీయపార్టీని ఆరంభించి బిహార్ ఎన్నికల బరిలోకి దిగారు. ఎన్నో రాజకీయపక్షాలను గద్దెనెక్కించిన తాను, ప్రజల హృదయాలను గెలవలేనా? అన్న విశ్వాసంతో అక్టోబర్ 2 గాంధీజయంతినాడు 'జన్ సురాజ్' పార్టీని ప్రకటించారు. వచ్చే ఏడాది బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో, అన్ని స్థానాల్లోనూ పోటీచేసి, అధికం గెలిచి, అధికారాన్ని కైవసం చేసుకోగలనన్నది ఆయన విశ్వాసం. తనమీదతనకు అంత నమ్మకంతోపాటు, బిహార్ ప్రజలమీద ఆయనకు అంత విశ్వాసం ఉన్నందుకు సంతోషించాల్సిందే కానీ, పార్టీ ప్రభావంమీద మాత్రం భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. గాంధీ జయంతినాడు ఆయన మద్యనిషేధం గురించి కాక, ఇప్పటికే ఉన్న నిషేధాన్ని తొలగించి మద్యాన్ని ప్రవహింపచేస్తానని ఆయన ప్రకటించాడు. బిహార్‌లో మద్యనిషేధం అమలు, విజయం మీద భిన్నాభిప్రాయాలున్నాయి. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన నిర్ణయం సూపర్ హిట్ అని ఎలాగూ చెప్పుకుంటారు. మహిళలు నితీశ్‌ఫోటోను ఆరాధిస్తున్నారని, నిరుపేదల కుటుంబాలు బాగుపడి, కాస్తంత దాచుకుంటున్నాయని ఆయన పార్టీ ప్రచారం చేసుకుంటుంది. మిగతా రాజకీయపక్షాలు ఏవో విమర్శలు చేస్తుంటాయి కానీ, నిషేధం అట్టర్‌ఫ్లాప్ అయినందున దానిని ఎత్తేయాలని అనడానికి మాత్రం సంకోచిస్తుంటాయి. ఈ పరిస్థితుల్లో, తాను బిహార్‌లో అధికారంలోకి వచ్చిన పావుగంటలో మద్యనిషేధాన్ని ఎత్తేస్తానని, రాష్ట్రంలో కుప్పకూలిన విద్యారంగాన్ని ఉద్ధరించడానికి ఆ సొమ్మును ఖర్చుచేస్తానని పీకే ప్రకటించారు. మద్యం అమ్మకాలద్వారా వచ్చే రాబడి ఎంత, విద్యారంగాన్ని బాగుచేయడానికి ఐదేళ్ళకాలంలో ఎంతకావాలన్న జమాఖర్చులు ఆయన ప్రజలకు విప్పిచెప్పారు. బిహార్‌కు రావాల్సిన డబ్బును మోదీ తన గుజరాత్‌కు తరలించుకుపోతున్నాడని, కేంద్రం నుంచి బిహార్‌కు రావ్వాల్సినదాన్ని రాష్ట్రనేతలు సాధించడం లేదని కొన్ని రాజకీయవ్యాఖ్యలు విమర్శలు సైతం పీకే చేశారు. ప్రజాకర్షణవ్యాఖ్యలు, మిగతాపక్షాలపై విమర్శలను అటుంచితే, పార్టీ నిర్మాణం, ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర ప్రజాప్రతినిధుల ఎంపిక ప్రక్రియల విషయంలో 'జన్ సురాజ్' అనుసరించబోయే విధానం భిన్నంగానైతే ఉంది. అమెరికా తరహాలో ఆర్నెల్లముందే అభ్యర్థులను ఎంపిక చేయడం, నెగ్గినవారు నచ్చకపోతే వెనక్కురమ్మనడం వంటి ఆసక్తికరమైన ప్రతిపాదనలున్నాయి. పార్టీ వ్యవస్థాగత నిర్మాణంలోనూ, రేపు ప్రభుత్వంలోనూ ఆయా కులాల జనాభా దామాషా ప్రాతిపదికన పదవుల పంపకాలు ఉంటాయని, ఇటీవలి కులగణనను అందుకు ఆధారంగా చేసుకుంటామని ఆయన ప్రకటించాడు. కమ్యూనిస్టులనుంచి ఆరెస్సెస్ కార్యకర్తలవరకూ అందరూ తనవారేనంటూ, గాంధీ, అంబేద్కర్ ప్రవచించిన మానవత్వమే తన పార్టీ ఐడియాలజీ అనీ ఆయన చెప్పుకున్నాడు. తాను పదవులకు దూరంగా ఉండటం, పార్టీ అత్యున్నతస్థానాలకు దళితులు, ఓబీసీలు, మైనారిటీలు ఇత్యాది వర్గాలు నాయకత్వం వహించడం, నిర్ణయాలు, విధానాలన్నీ అట్టడుగుస్థాయిలో జరగడం వంటివి మాటలకు మాత్రమే పరిమితమా, రేపు ఆచరణలో కనిపిస్తాయా అన్నది వేరే విషయం. మహాత్ముడు తొలి సత్యాగ్రహాన్ని ఆరంభించిన చంపారణ్‌నుంచి ప్రశాంత్ కిశోర్ రెండేళ్ళక్రితం తన పాదయాత్ర మొదలుపెట్టి, మూడువేల కిలోమీటర్ల ప్రయాణంలో ప్రజలతో మమేకం కావడమే కాక, పార్టీకి పునాదులు కూడా వేసుకున్నాడు. ప్రధానంగా వ్యవసాయ, భూసంస్కరణలకు కూడా హామీ పడ్డాడు. రాష్ట్రం నుంచి బ్యాంకులకు సమకూరుతున్నదానిలో నాలుగోవంతు మాత్రమే తిరిగి రుణంగా అందుతున్న తీరును మార్చి, రెట్టింపు వ్యాపార, వ్యవసాయ రుణాలు ఎలా తేగలనో కొన్ని లెక్కలు కూడా చెప్పాడు. కాస్తంత పేరున్న రాజకీయ నాయకులు, ఉన్నతస్థాయి మాజీ అధికారులు కొందరు ఇప్పటికైతే ఆయన చుట్టూచేరినమాట నిజం. దశాబ్దాలుగా వెనుకబడిన బిహార్‌ను ఒకటిరెండు దశాబ్దాల్లో ఉద్ధరించడానికి జెఎస్పీకి నిర్దిష్టమైన ఆచరణమార్గాలు ఉన్నాయని వారంతా చెబుతున్నారు. బిహార్ రాజకీయరంగంలో మరోపక్షానికి తగినంత జాగా ఉన్నమాట నిజమే కానీ, పీకే అధికారంలోకి రావడం మాత్రం కల్ల అని కొందరు తీసిపారేస్తున్నారు. ఓ పాతికముప్పై స్థానాలు రాకపోవా అని మరికొందరు లెక్కలు వేస్తున్నారు. ఇంతవరకూ ఎంతోమందికి అద్దెబుర్రగా వ్యవహరించిన ప్రశాంత్‌కిశోర్ ఆరంభించిన ఈ పొలిటికల్ స్టార్టప్ భవిష్యత్తు ఎలా ఉంటుందో చూడాలి.

# తన తండ్రి పూర్వీకుల ఆస్తిపై కుమార్తెకు ఉన్న హక్కు ఏమిటి? కనుక్కోండి

సుప్రీంకోర్టు: ఆస్తి వివాదాలు ఈరోజుల్లో సర్వసాధారణమైపోయాయి. ముఖ్యంగా పూర్వీకుల ఆస్తుల కేసులు పెరుగుతున్నట్లు కనిపిస్తున్నాయి, అయితే, పూర్వీకుల ఆస్తిలో కొడుకులు మరియు కుమార్తెలకు చట్టం సమాన హక్కులు కల్పించిందని మేము మీకు చెప్తున్నాము. కానీ తండ్రి మరియు సోదరుడు తండ్రి, కుమార్తె మరియు సోదరుడు మరియు సోదరి పూర్వీకుల ఆస్తిని విభజించేటప్పుడు వాటా ఇవ్వడానికి నిరాకరించినప్పటికీ, కుమార్తె లేదా సోదరి తన హక్కును నొక్కి చెప్పవచ్చు. మీరు దీన్ని కోర్టులో సవాలు చేయవచ్చు, అంతే కాదు, కుమార్తె కొడుకులు కూడా తమ తాత యొక్క పూర్వీకుల ఆస్తిలో సమాన హక్కులు పొందవచ్చు. అటువంటి పరిస్థితిలో, పూర్వీకుల ఆస్తికి సంబంధించి హిందూ వారసత్వ చట్టాన్ని 2005లో సవరించారు.

సుప్రీం కోర్ట్: కుమార్తె పిల్లలు తాత నుండి తల్లి ఆస్తిని వారసత్వంగా పొందవచ్చు

హిందూ వారసత్వ చట్టం 2005 ప్రకారం, కొడుకుపై కుమార్తెకు ఉన్న హక్కు కారణంగా, కుమార్తె పిల్లలు కూడా వారి తాత నుండి పూర్వీకుల ఆస్తిని వారసత్వంగా పొందవచ్చు. ఆడపిల్ల చనిపోయినా. హిందూ హక్కుల చట్టాన్ని సవరించినప్పటి నుంచి ఎలాంటి లావాదేవీలు జరగవు. అటువంటి పరిస్థితిలో, పూర్వీకుల ఆస్తిలో కొడుకుకు హక్కు ఉంటే, అతని పిల్లలకు కూడా వారసత్వంగా హక్కు ఉంటే, కుమార్తె పిల్లలకు కూడా అదే హక్కు ఉందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

సుప్రీంకోర్టు: సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసింది

హిందూ వారసత్వ చట్టం 1956 పూర్వీకుల ఆస్తిలో కుమారులు మరియు కుమార్తెల హక్కులకు సంబంధించి ప్రత్యేక నిబంధనలను కలిగి ఉంది. అటువంటి పరిస్థితిలో, 2005 లో, పూర్వీకుల ఆస్తిలో కుమార్తెలకు శాశ్వత కుమార్తెలుగా సమాన హక్కులు కల్పించడానికి చట్టాన్ని సవరించారు. తండ్రి మరియు సోదరులు నిరాకరిస్తే, వారు సవాలు చేసి కోర్టులో దావా వేయవచ్చు. ఈ సవరణలు 9 సెప్టెంబర్ 2005న చేయబడ్డాయి. సెప్టెంబరు 9, 2005న, తండ్రి సజీవంగా లేకుంటే, కుమార్తె యొక్క హక్కులు కొడుకుతో సమానంగా ఉండవని అందించింది. అయితే అప్పటి వరకు తండ్రి జీవించి ఉండడంతో ఎలాంటి సంబంధం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆడపిల్లకి పుట్టినప్పటి నుండి జీవితాంతం అబ్బాయికి ఉన్న హక్కులే ఉంటాయి. సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది.

ఇప్పుడు ఆడపిల్లలకు వ్యవసాయ భూమిలో కూడా సమాన హక్కు లభిస్తుంది

వారసత్వ చట్టానికి 2005 సవరణ తర్వాత, వ్యవసాయ భూమిలో కూడా ఆడపిల్లలకు సమాన హక్కులు కల్పించబడ్డాయి. ఇది మాత్రమే కాదు, వివాహం విడిపోయినప్పటికీ, ఆమె తన తండ్రి ఇంటికి వెళ్లి చిన్నతనంలోనే హక్కులను పొందవచ్చు. ఈ హక్కులు వారి కుమార్తె పుట్టినప్పటి నుండి ఒక కొడుకు మరియు కుమార్తెకు సమానంగా ఉంటాయి మరియు ఒక కుమార్తె యొక్క కుమారులు, వారు కోరుకుంటే, వారి తాత యొక్క పూర్వీకుల ఆస్తిలో వారి తల్లి హక్కును వారసత్వంగా పొందవచ్చు.

తాత వీలునామా రాయకపోతే, పూర్వీకుల ఆస్తి విభజనలో తండ్రి తన ఇష్టానుసారం ఏమీ చేయలేడు.



తాత వీలునామా రాయకపోతే పిత్రు ఆస్తుల విభజనలో తండ్రి అనుకున్నది చేయలేడు. ఎందుకంటే ఆ సంపద ప్రతి ఒక్కరికీ సంక్రమిస్తుంది. హిందూ వారసత్వ చట్టం, 2005 ప్రకారం, సెప్టెంబరు 9, 2005కి ముందు లేదా తర్వాత కుమార్తె జన్మించినా, ఆమె వారసత్వపు హక్కులో తేడా ఉండదు. ఈ సవరణ తర్వాత, ఈ తేదీకి ముందు జన్మించిన కుమార్తెలకు సమాన వారసత్వ హక్కులు లభించవని అనుమానించబడింది. దీనికి విరుద్ధంగా, తరువాత జన్మించిన కుమార్తె ఈ హక్కును పొందుతుంది. అయితే ఇది అస్సలు కాదు ఎందుకంటే కూతురు ఎప్పుడు జన్మనిస్తుందో అప్పుడు ఆమె ఆస్తికి వారసులవుతారు. తండ్రి మరణానికి ముందు లేదా తరువాత పూర్వీకుల ఆస్తిలో కుమార్తె యొక్క హక్కులు ప్రభావితం కావు. తన తండ్రి స్వయంగా సంపాదించిన ఆస్తి మరియు పూర్వీకుల ఆస్తిలో కుమార్తె వాటా ఆమె సోదరుడితో సమానంగా ఉంటుందని కూడా పేర్కొంది.

చట్టం ప్రకారం ఆస్తిలో రెండు రకాలు ఉన్నాయి

చట్టం ప్రకారం, ఆస్తి రెండు రకాలు. ఒకటి పూర్వీకుల ఆస్తి మరియు మరొకటి నాలుగు తరాల వరకు పురుషులకు సమానంగా స్వంతం చేసుకున్న స్వీయ ఆస్తి. ఇది ఎప్పుడూ విభజించబడని ఆర్జిత ఆస్తులను కలిగి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో అమ్మాయి కూడా ఇందులో సమాన హక్కులు పొందుతుంది. హిందూ వారసత్వ చట్టానికి 2005 సవరణకు ముందు, అటువంటి ఆస్తులకు కేవలం కుమారులు మాత్రమే అర్హులు. అటువంటి సందర్భంలో, ఇప్పుడు తండ్రి తన ఇష్టానుసారం అటువంటి ఆస్తిని విక్రయించలేడు మరియు పంచుకోలేడు కాబట్టి, అందరి సమ్మతి తప్పనిసరి.

తండ్రికి తన స్వంత ఆస్తిపై పూర్తి నియంత్రణ ఉంటుంది.

తండ్రి కష్టపడి సంపాదించిన డబ్బుతో ఆస్తి సంపాదించినట్లయితే, ఆ ఆస్తిపై తండ్రికి పూర్తి హక్కు ఉంటుంది. అటువంటి పరిస్థితిలో తండ్రి తన ఇష్టానుసారం ఎవరికైనా తన ఆస్తిని ఇవ్వవచ్చు లేదా ఇవ్వకూడదు, అందులో తండ్రి కోరుకుంటే అతను తన ఆస్తిని ఎక్కువ లేదా తక్కువ పంచుకోవచ్చు. అందులో మనం తండ్రి చిత్తానికి పూర్తిగా లోబడతాము. అటువంటి పరిస్థితిలో కొడుకు లేదా కుమార్తె తండ్రిని సవాలు చేయలేరు లేదా వారిని ఎవరూ సవాలు చేయలేరు. ఏ అబ్బాయి లేదా అమ్మాయి దాని గురించి ఏమీ చేయలేరు.

ఆస్తిపై వీలునామా రాయడానికి లేదా రాయకుండా ఉండటానికి తండ్రి హక్కుపై ప్రభావం

తండ్రి జీవించి ఉన్నప్పుడు తన ఆస్తికి సంబంధించి వీలునామా రాస్తే, దానికి అనుగుణంగా హక్కులు నిర్ణయిస్తారు. కా నిర్ణనీ వీలునామా రాయకుండానే, తండ్రి మరణానంతరం, అతని ఆస్తిపై చట్టబద్ధమైన వారసులందరికీ సమాన హక్కులు ఉంటాయి. హిందూ వారసత్వ చట్టంలో పురుష వారసత్వం యొక్క నాలుగు వర్గాలు ఉన్నాయి. మొదటి హక్కు వారసుల మొదటి తరగతికి వెళుతుంది, ఇందులో వితంతువులైన కుమార్తెలు మరియు కుమారులు అలాగే ఇతరులు ఉంటారు. అటువంటి సందర్భాలలో, వారసులందరికీ కుమార్తెతో సహా ఆస్తిపై సమాన హక్కులు ఉన్నట్లు పరిగణించబడుతుంది.

# తాము ఏకకాలంలో ఏడు యుద్ధాలు చేస్తున్నాం..
# మీరు వచ్చినా రాకున్నా మేం గెలుస్తాం..

: ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమాన్యుయెల్ మాక్రాన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. మాక్రాన్ ఇటీవల ఓ రేడియో ఇంటర్వ్యూలో గాజాలో ఇజ్రాయెల్ ఆపరేషన్ల కోసం ఆయుధ సరఫరా నిలిపివేయాలని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై నెతన్యాహు స్పందిస్తూ, "సభ్యసమాజ దేశాలన్నీ ఇజ్రాయెల్ పక్షాన నిలబడి ఉండాలి. ఇరాన్ నేతృత్వంలోని 'బార్బరిజం' శక్తులతో ఇజ్రాయెల్ పోరాడుతున్న సమయంలో వారికి మద్దతుగా నిలవాలని" అన్నారు. తాము ఏకకాలంలో ఏడు యుద్ధాలు చేస్తున్నామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. 'ఇరాన్, గాజాలో హమాస్, లెబనాన్ హెజ్బొల్లా, యెమెన్ హౌతీలు, ఇరాక్, సిరియాల్లో షితె, జుడె, సమారియాలోని టెర్రరిస్టులపై పోరాడుతున్నాం. కానీ ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్, ఇతర నేతలు ఇజ్రాయెల్ ఆయుధ నిషేధాన్ని పాటించాలని



కోరుతున్నారు. మీరు మాతో కలిసి వచ్చినా రాకున్నా మేం. ఈ యుద్ధాలు గెలుస్తాం' అని నెతన్యాహు స్పష్టం చేశారు. మాక్రాన్ , పశ్చిమ దేశాల నేతలు ఇప్పుడు ఇజ్రాయెల్‌పై ఆయుధ నిషేధం విధించాలని పిలుపునిస్తున్నారని నెతన్యాహు చెప్పారు. "అయితే మేము వారి మద్దతు లేకుండా గెలుస్తాము. కానీ యుద్ధం గెలిచాకా, వారి సిగ్గు నిలిచిపోతుంది," అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ ఏడు ఫ్రంట్‌లలో తాము 'సభ్యసమాజ శత్రువుల'తో పోరాడుతున్నామని నెతన్యాహు అన్నారు. "ఇరాన్ హిజ్బొల్లా, హౌతీలు, హమాస్ , ఇతర ప్రాక్సీలకు ఆయుధాలను సరఫరా చేయడం ఆపిందా? కచ్చితంగా కాదు. ఈ టెర్రర్ అక్షం కలిసి పనిచేస్తోంది. కానీ, ఈ టెర్రర్ అక్షానికి వ్యతిరేకంగా ఉండే దేశాలు ఇజ్రాయెల్‌పై ఆయుధ నిషేధం విధించాలని పిలుస్తున్నాయి," అని నెతన్యాహు ఆరోపించారు. ఇజ్రాయెల్ సైన్యం హిజ్బొల్లా రాకెట్ , క్షిపణి సామర్థ్యాలలో పెద్దమొత్తాన్ని నాశనం చేసిందని నెతన్యాహు వెల్లడించారు. ఇజ్రాయెల్ దళాలు సరిహద్దు సమీపంలోని లెబనాన్ గ్రూప్ యొక్క టన్నెల్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయని చెప్పారు. "మొత్తం ప్రమాదం ఇంకా పూర్తిగా తొలగించలేదు, కానీ మేము యుద్ధ తీరును మారుస్తున్నాం," అని ఆయన అన్నారు. "గజాలోని హమాస్ బెటాలియన్లను తొలగించడం ముగుస్తున్నపుడు, సుమారు నెల క్రితం, నేను ఉత్తర ఇజ్రాయెల్ నివాసితులకు ఇచ్చిన హామీని అమలు చేయడం ప్రారంభించాం," అని నెతన్యాహు పేర్కొన్నారు. సెప్టెంబర్ 23 నుండి, ఇజ్రాయెల్ సైన్యం లెబనాన్ అంతటా హిజ్బొల్లాపై వైమానిక దాడులను ముమ్మరం చేసింది. దీని వలన పెద్ద ఎత్తున పౌరుల మృతిచెందడం, అనేక ప్రాంతాల నుండి ప్రజలు వెళ్లిపోవడం జరిగింది. ఈ దాడులు హిజ్బొల్లా కీలక నాయకులను, సహా గ్రూప్ సెక్రటరీ జనరల్ హసన్ నస్రల్లాను లక్ష్యంగా చేసుకున్నాయి. అదనంగా, ఇజ్రాయెల్ లెబనాన్‌లో "పరిమిత" భూయుద్ధ ఆపరేషన్‌ని కూడా ప్రారంభించింది. ఈ ఘటనలు ఇజ్రాయెల్ , హిజ్బొల్లా మధ్య జరిగిన %శీఅస్త్రశీఅఅస్త్ర% తగవులను మరింత తీవ్రమయ్యాయి. 2023 అక్టోబర్ 8న హిజ్బొల్లా గాజా పట్టణంలోని హమాస్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై రాకెట్లను ప్రయోగించిన తర్వాత ఈ ఘర్షణలు ప్రారంభమయ్యాయి. దీంతో ఇజ్రాయెల్ ప్రత్యుత్తరంగా దక్షిణ లెబనాన్‌లో శెలవుదాడులు, వైమానిక దాడులు చేపట్టింది.

# శరవేగంగా కాషాయ పతనం

కాషాయం పార్టీ పతనం వేగంగా సాగుతోందా అంటే ఒక్కో రాష్ట్రంలో ప్రజల నాడిని చూసినా ఫలితాల సరళిని చూసినా అదే నిజం అనిపిస్తోంది అంటున్నారు. ఈ విషయం లోక్ సభ ఎన్నికల్లోనే తేటతెల్లమైంది. బీజేపీకి కంచుకోట లాంటి స్టేట్ ఉత్తర ప్రదేశ్ లోనే 80 సీట్లకు 33 సీటలు బీజేపీ పడిపోయినపుడే అసలైన పతనానికి అడుగులు పడ్డాయి. ఇక లోక్ సభ ఎన్నికల తరువాత జరిగిన పన్నెండు అసెంబ్లీ సీట్లకు ఉప ఎన్నికల్లో బీజేపీ చావు తప్పి కన్ను లొట్టబోయిన చందంగా మిగిలింది. ఇపుడు లేటెస్ట్ గా బీజేపీ జారుడు మెట్ల మీద ఉందని నిరూపించేలా రెండు రాష్ట్రాల ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వచ్చాయి. నిజానికి ఈ ఫలితాల కంటే ముందు అంచనాలు అలాగే ఉన్నాయి. కాశ్మీర్ లో బీజేపీకి ప్రజలు చాన్స్ ఇవ్వరని కూడా భావించారు. అలాగే రెండు సార్లు అధికారంలో ఉంటూ పదేళ్ళ పాటు పవర్ చాలాయించిన బీజేపీకి కాంగ్రెస్ నుంచి హర్యానాలో గట్టి పోటీ ఉందని కూడా అంతా అనుకున్నారు. అదే నిజం అని ఎగ్జిట్ పోల్స్ తేల్చాయి. ఇక ఎగ్జాట్ పోల్స్ ఈ నెల 8న అధికారికంగా తేల్చాల్సి ఉంది. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ఇప్పటికి ఉన్న అంచనాల మేరకు బీజేపీ ఈ రెండు రాష్ట్రాలలో అధికారం మీద ఆశలు వదిలేసుకోవచ్చు అని అంటున్నారు. అదే జరిగితే బీజేపీకి డేంజర్ బెల్స్ మోగినట్లే అని అంటున్నారు. వరసబెట్టి మరి కొన్ని చోట్ల ఎన్నికలు వివిధ రాష్ట్రాలలో జరగనున్నాయి. అందులో మహారాష్ట్ర, జార?ండ్ లలో ఈ నెలాఖరుకు ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. నవంబర్ లో ఆ ఎన్నికలు జరుగుతాయి. ఈ రెండు చోట్ల కూడా బీజేపీకి పెద్దగా ఆశలు లేవు అని అంటున్నారు. ఈ రెండు చోట్ల బీజేపీ ఓటమి పాలు అయితే మాత్రం కాషాయం ప్రతిష్ట మరింత దిగజారుతుంది. ఇక 2025లో మరో రెండు రాష్ట్రాలకు ఎన్నికలు ఉన్నాయి. ఆ ఏడాది మొదట్లో ఢిల్లీకి ఎన్నికలు ఉంటే చివరిలో బీహార్ కి ఎన్నికలు ఉన్నాయి. ఈ రెండింటిలోనూ బీజేపీకి ఇబ్బందులే అని కూడా అంటున్నారు. ఇలా వరసబెట్టి ఏడాది వ్యవధిలో ఆరు రాష్ట్రాలలో బీజేపీ దెబ్బలు తింటే కాషాయం పార్టీ పతనం అంచుల మీద నిలబడినట్లే అని కూడా అంటున్నారు. ఈ కథ అక్కడితో ఆగదు, 2026లో చూస్తే పశ్చిమ బెంగాల్ తో పాటు, ఉత్తర ప్రదేశ్ తమిళనాడు వంటి




రాష్ట్రాలలో ఎన్నికలు ఉన్నాయి. ఇలా దేశంలో వరసబెట్టి ఒక్కో రాష్ట్రాన్ని బీజేపీ కోల్పోతే ఆ రాష్ట్రాలను ఇండియా కూటమి గెలుచుకుంటే కనుక అపుడు దేశ రాజకీయామే పూర్తిగా మారుతుంది అని అంటున్నారు. 2029లో బీజేపీ ఎన్డీయే మిత్రులతో అయినా అధికారంలోకి వస్తుందా అన్న ఇపుడే మొదలు కావడం విశేషం. అయితే మరో వైపు చూస్తే అంతదాకా ఎన్డీయే కూటమి ప్రభుత్వం మోడీ సారథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉంటుందా అన్నది కూడా మరో రకమైన చర్చగానే ఉంది. ఏది ఏమైనా బీజేపీ మీద జనాలకు మోజు తీరుతున్నట్లే కనిపిస్తోంది. అదే సమయంలో మోడీ ఇమేజ్ కూడా కాశ్మీర్ లో మంచులా కరిగిపోతోంది అని అంటున్నారు. మొత్తానికి దేశ రాజకీయాలు కమలానికి ప్రతికూలంగా మారుతున్నాయన్న చర్చ అయితే సాగుతోంది. బీజేపీ కానీ మాతృ సంస్థ ఆరెస్సెస్ కానీ ఈ పరిస్థితిని అడ్డుకోవడానికి ఏమి చేస్తుంది అన్నదే చూడాల్సి ఉంది.

## పుంగనూరుకు వైఎస్ జగన్..
## కూటమి సర్కార్‌కు టెన్షన్: వరుదు కళ్యాణి




విశాఖపట్నం: ఏపీలో వంద రోజుల కూటమి పాలనలో ప్రతీరోజు మహిళల హత్యలు, హత్యాచారాలే జరుగుతున్నాయన్నారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి.దఇదే సమయంలో పుంగనూరుకు వైఎస్ జగన్ వెళ్తున్నారని తెలిసి హోంమంత్రి అనిత ఈరోజు బాలిక కుటుంబాన్ని పరామర్శించారని చెప్పారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆదివారం విశాఖలో మీడియాతో మాట్లాడుతూ..'పుంగనూరులో ముస్లిం బాలిక హత్య జరిగి వారం రోజులు అవుతున్న ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదు. వైఎస్ జగన్ పుంగనూరు వెళ్తున్నారని తెలియడంతో ఈరోజు మాత్రం హోంమంత్రి అనిత పుంగనూరు వెళ్లి బాలిక కుటుంబాన్ని పరామర్శించారు. హత్య జరిగిన వారం రోజులు గడిచినా.. ఇన్ని రోజులు చంద్రబాబు, మంత్రులు ఏం చేశారు?. ఆగమేఘాల మీద ఇప్పుడు ఎందుకు వెళ్లారు?. వైఎస్ జగన్ బాలిక కుటుంబాన్ని పరామర్శిస్తున్నారని తెలిసి మంత్రులు రాజకీయం చేస్తున్నారు. హోంమంత్రి అనిత పక్క నియోజకవర్గంలో మైనర్ బాలికను అత్యంత కిరాతకంగా చంపితే ఎందుకు పరామర్శించలేదు. గుడ్లవల్లేరు దారుణ ఘటనలో విద్యార్థులకు ఎందుకు ధైర్యం చెప్పలేకపోయారు. రాష్ట్రంలో కూటమి వంద రోజుల పాలనలో రోజూ మహిళలపై హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నాయి. పోలీసు వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. మహిళలకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. మహిళల కోసం వైఎస్ జగన్ దిశా చట్టాన్ని, యాప్ ఏర్పాటు చేశారు' అని తెలిపారు.

## కూకట్ పల్లిలో ఏం జరుగుతోంది..
## ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు..!



**హైదరాబాద్, :** కొద్ది రోజుల క్రితం కూకట్ పల్లిలోని ఓ అపార్ట్ మెంట్ దగ్గరలోని నిర్మానుష్య ప్రాంతంలో మహిళ మృతదేహం కనిపించింది. మొదటగా సదరు మహిళను అత్యాచారం చేసి హత్య చేసినట్లు భావించారు. అయితే పోలీసులు విచారణలో విస్తుపోయే నిజాలు బయటకొచ్చాయి. ఆ మహిళను మరో మహిళ హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. దీంతో నిందితురాలు ప్రియాంకను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్ కుమార్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం కూకట్ పల్లిలోని భాగ్యనగర్ కాలనీ ప్రాంతంలో ప్రియాంక అనే మహిళ ఉంటుంది. ఈమె వ్యభిచారమే వృత్తిగా జీవిస్తోంది. అలాగే ఎల్లమ్మబండాలోని ఎన్టీఆర్ నగర్ లో మంజుల అనే మహిళ నివసిస్తోంది. ఈమె కూడా వ్యభిచారం చేస్తూ జీవిస్తోంది. ఈ క్రమంలో మంజుల, ప్రియాంకకు పరిచయం ఏర్పడింది. ప్రియాంక తను ఉంటున్న ఇంటి వద్ద భద్రత లేదని.. తన చెవి కమ్మలు, పలు వెండి ఆభరణాలను మంజులకు ఇచ్చి దాచమని చెప్పింది. దీంతో మంజుల వాటిని తీసుకెళ్లింది. కొద్ది రోజుల తర్వాత ప్రియాంక తన చెవి కమ్మలు, వెండి ఆభరణాలు తిరిగి ఇవ్వాలని కోరింది. అయితే మంజుల వాటిని ఇచ్చేందుకు ఒప్పుకోలేదు. చివరికి ప్రియాంక స్థానికంగా ఉన్నవారితో మంజులను బెదిరించింది. దీంతో మంజుల ఆభరణాలు తిరిగి ప్రియాంకకు ఇచ్చేసింది. ప్రియాంకపై పగ పెంచుకున్న మంజుల మంచిగా ఉన్నట్లు యాక్టింగ్ చేసింది. ప్రియాంకకు మద్యం తాగించి లోధా అపార్ట్ మెంట్ ముందు ఉన్న ఉదాసీన్ మఠ వద్ద ఖాళీ స్థలంలోకి తీసుకెళ్లింది. మంజుల ప్రియాంక గొంతు కోసి హత్య చేసింది. అత్యాచారం చేసి హత్య చేసినట్లు నమ్మించాలని.. ప్రియాంక బట్టలు చింపేసింది. మృతదేహాన్ని నగ్నంగా ఉంచి వెళ్లిపోయింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా మంజులను అదుపులోకి తీసుకుని విచారించగా.. హత్య చేసినట్లు ఒప్పుకుంది. నిజామాబాద్? జిల్లా బోధన్? మండలం ఆమ్రాబాద్ కు చెందిన ప్రియాంకకు పెళ్లయింది. ఆమె ఒక కూతురు కూడా ఉంది. అయితే భర్తతో విడిపోయి.. బిడ్డను వదిలి 2 నెలల క్రితం హైదరాబాద్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

## 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్..!



**హైదరాబాద్, :** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రపంచంతో పోటీ పడే విధంగా రూపొందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ఆదివారం ప్రజా భవన్ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పై ఆయన సమావేశం నిర్వహించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తామని భట్టి తెలిపారు. ఒక్కో స్కూల్ 20 నుంచి 25 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తామన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో ఆంగ్ల మద్యమం 12 వ తరగతి వరకు అందుబాటులో ఉంటుందని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఓన్ బిల్డింగ్స్ లేవన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి నాణ్యమైన ఉచిత విద్యను అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. దేశ చరిత్రలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రూల్ మోడల్ గా ఉండనున్నాయని వివరించారు. ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తామని చెప్పారు. దశల వారిగా వీటిని నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 20 నుంచి 22 నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించినున్నట్లు వివరించారు. ఆయా నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టు కింద ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లనున్నట్లు వెల్లడించనున్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లకు దసరాకు ముందే భూమి పూజ చేస్తామని ప్రకటించారు. బడ్జెట్ లో గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు భారీగా నిధులు కేటాయిస్తున్నామని భట్టి వివరించారు. తెలంగాణలో 1023 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయని, 663 స్కూళ్లకు సొంత భవనాలు లేవని తెలిపారు. కాగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు ఈ ఏడాది రూ.5 వేల కోట్లు నిధులు ఖర్చు చేస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఆ సమయంలో కానుకలు ఇవ్వకండి: టీటీడీ



**అమరావతి,:** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవనాడు అలంకరించేందుకు చెన్నై నుంచి తిరుమలకు చేరుకునే గొడుగుల ఊరేగింపులో భక్తులు ఎలాంటి కానుకలు అందించరాదని టీటీడీ కోరింది. భక్తులు అందించే కానుకలు టీటీడీకి చేరవని, కానుకలతో టీటీడీకి ఎలాంటి సంబంధమూ లేదని తెలిపింది. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో పలు హిందూ సంస్థలు చెన్నై నుంచి గొడుగులను ఊరేగింపుగా తిరుమలకు తీసుకొచ్చి స్వామివారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ గొడుగులు అక్టోబరు 7న తిరుమలకు చేరుకుంటాయి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు శనివారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు హంస వాహనంపై వీణ ధరించి సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో దర్శించుకున్నారు.

# బాధ్యతలు నేర్పే ఘుగర




ప్రాచీన కాలం నుంచి మొదలుకొని నేటి వరకు గజ్జెలు (మువ్వలు) మన జీవన విధానంలో ఎనలేని మనుగడను కొనసాగిస్తున్నాయి. పశుపక్ష్యాదులు మొదలుకొని, పసిపాప ప్రాయం నుంచి వృద్ధ్యాప్యం దాకా మువ్వలతో వున్న అనుబంధం విడదీయలేనిది. కోడిపుంజు కాళ్ల నుంచి... లేగ దూడ మెడ వరకు పసిపాపగా వేసే మొదటి అడుగు నుంచి.. భర్తతో వేసే చివరి అడుగు వరకు బంజార ప్రజల జీవితంలో మువ్వ/ గజ్జెలకు ఉన్న ప్రాముఖ్యత వైవిధ్యమైనది.

ఛమ్మ్య ఘుగర పేరి... ఛమ్మ్ ఛమ్మ్ నాచుకన్
ఝూంజరియ పేరి.. జవాని ఉమర్ ఆయికన్
గోళ్ ఘుగర పేరి.. గోల్ మాల్ న వేణోకన్...
తీని రంగీర్ ఘుగర ఛూట్ చాలే...
మారే వీరణారీ సోపతి ఛూట్ చాలీ...
వాక్టీర్ బంధమేతి భందీ చాలీ...
ఓ ఘుగర మార్ బేటీ బేటార్ ఖుణ్ ఖుతియ మ బోలే కన్ మురిసి చాలీ..

ఛమక్య ఘుగర, ఝూంజరియ, గోళ్ ఘుగర, వాంక్డి ఇలా బాల్య దశ నుంచి యవ్వన దశ, కౌమర దశ, వృద్యాప్యం దాకా బంజార భోరీకి గజ్జలతో ఉన్న అనుబంధం విడదీయరానిది. బాల్య దశలో తండ్రి తన కూతురు ఛమక్య ఘుగరతో చేసే సవ్వడిని వింటూ మురిసిపోతాడు. తన బాధ గాధలను మరిచిపోయేలా తన కూతురిని... నాఛ్ బాయి నాఛ్ అంటూ పాట పాడుతూ ఆ మువ్వలు మరింత గా సవ్వడి చేసేలా ప్రోత్సహిస్తాడు. యవ్వన దశ ఆరంభంలో తన జీవితంలో చోటు చేసుకునే మార్పులకు, బాధ్యతలకు భయపడకుండా శరీర పరిపక్వతకు మునుపే మానసిక పరిపక్వతకు సంసిద్ధపరుస్తూ తల్లీ తన కూతురికి ఇచ్చే కానుకే 'ఝూంజరియ' ఈ గజ్జెలు పూర్తిగా లోహంతో తయారు చేయబడి ఉంటాయి. లేత కాళ్లకు నొప్పిని, బొబ్బలను పరిచయం చేస్తాయి. అసౌకర్యంగానూ అనిపిస్తాయి. వాటన్నింటిని ఓర్చుకోవడం వల్ల ఊహించని మార్పులు మన జీవితంలో చోటు చేసుకున్నప్పుడు పరిస్థితులకు అనుగుణంగా ఎలా నడుచుకోవాలి అనే అనుభవ పాఠాలను ఈ ఝూంజరియ నేర్పిస్తాయి. కౌమర దశలో కానుకగా అందించే గోళ్ ఘుగర బంజార(భోరీ) అమ్మాయికి ఉద్వేగ పూరితమైన బహుమతిగా భావించబడతాయి. ఎందుకనగా అన్నదమ్ములు ప్రేమతో ఒక్కో గజ్జను తాడు సహాయంతో ప్రేమగా అల్లి తమ అక్క/ చెల్లికి 'గోళ్ ఘుగర'తో పాటు ఇంటి పరువు, ప్రతిష్టను బాధ్యతగా అందిస్తారు. కౌమర దశలో ఉన్న తనపై తమ ఇంటి పరువు ప్రతిష్టలు ఆధారపడి ఉన్నాయని అంతటి బరువైన గోళ్ ఘుగరను తాను ధరించి సత్ప్రవర్తనతో మెలుగుతూ మంచి పేరును తెచ్చుకోవాలని, ప్రేమతో కూడిన బాధ్యతను తన అన్నదమ్ముల చేతుల మీదుగా గోళ్ ఘుగర రూపంలో ఆనందంగా అందిపుచ్చుకుంటుంది. ఈ గోళ్ ఘుగరలు చాలా బరువుగా ఉంటాయి. తాను వేసే ప్రతి అడుగులో తనపై ఉన్న బాధ్యతను గుర్తుచేస్తూ ఉంటాయి. తన పెళ్లి సమయంలో తనను అత్తగారి ఇంటికి అప్పజెప్పే ముందు తనపై నమ్మకం ఉంచి తల్లిదండ్రుల గౌరవ మర్యాదలను తనకు అప్పగించినందుకు గాను తన పుట్టింటి వారు ఆశించినట్లుగా పుట్టింటి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించకుండా నడుచుకొని ఆ బాధ్యతలను తిరిగి గోళ్ ఘుగర్ రూపంలో అన్నదమ్ములకు అందిస్తుంది. ప్రతి ఆడపిల్ల జీవితంలో అత్యుత్తమమైన ఘట్టం పెళ్లి. ఈ సమయంలో అన్నదమ్ములు తమ సోదరి తమ ఇంటి పరువు ప్రతిష్టలను బాధ్యతగా కాపాడిందని గుర్తించి ఆ గోళ్ ఘుగరను ఎంతో భావోద్వేగంతో ఏడుస్తూ విప్పుతారు. ఈ సందర్భంగా పెళ్లికూతురు జీవితకాలం తాను వారికి సోదరిగానే ఉంటానని, తనకు ఆ గోళ్ ఘుగర బరువుగా లేవని. తనను పరాయి ఇంటికి పంపించకూడదని తన కుటుంబంతో ఉన్న అనుబంధంలో వచ్చే మార్పులను తాను స్వాగతించనని, తనను వారి ప్రేమానురాగాలకు దూరంగా పంపించకూడదని, అంతటి మధురమైన అనుబంధాన్ని విడదీయకూడదని ఏడుస్తూ తన భావాలను పాట (ఢావ్లో) రూపంలో వ్యక్తపరుస్తుంది. అన్నదమ్ములు ఘుగర విడిపించగా తనకు కాబోయే భర్త 'వాంక్డి'ని (ఇసుక రేణువుల్లాంటి చిన్న చిన్న మువ్వలు అమర్చబడి లోహంతో తయారు చేయబడినది) పెళ్లి కూతురు కాళ్లకు ఎక్కిస్తారు. ఈ వాంక్డిని తిరిగి తన భర్త మరణం తరువాతనే తొలగిస్తారు. వాంక్డి ని స్వీకరించిన తాను అత్తింటి గౌరవ మర్యాదలను అనుగుణంగా అత్తింటి బాధ్యతలను స్వీకరించినట్లుగా భావిస్తుంది. ఛమక్య ఘుగర, ఝూంజరియ, గోళ్ ఘుగర తన మానసిక పరిపక్వతకు అర్థవంతమైన నడవడికకు ప్రోత్సహించడం ద్వారా తాను తన పుట్టింటి గౌరవ మర్యాదలను కాపాడటంలో గడించిన అనుభవాల ఆధారంగా తన మెట్టినింటి పరువు ప్రతిష్టలను కాపాడాల్సిందిగా... ఆ బాధ్యతలను అనుక్షణం గుర్తుంచుకునే లాగా ఘుగరను పెళ్లికూతురు (నవ్లేరి)కి తన వేషధారణలో భాగం చేస్తూ గ్గంగ్టో, టోప్లీ, కాళీ, ఖయ్య, తాక్లీ, పెట్టిలలో మువ్వలను అమర్చుతారు. కొత్త జీవితాన్ని స్వాగతిస్తూ పెళ్లికూతురు (నవ్లేరీ) వాటి బరువును ఆనందంగా ఆస్వాదిస్తుంది. అనుక్షణం తన అత్తింటి కట్టుబాట్లను గుర్తు చేసుకుంటూ వాటికి అనుగుణంగా సక్రమంగా నడుచుకుంటూ తాను అడుగులు వేసినప్పుడు మొదలైన మువ్వల సవ్వడి తన పిల్లల చేతిలో (ఖుణ్ ఖుణియ) గిలకగా మారి చేస్తున్న సవ్వడిని వింటూ ఆనందంగా తన జీవితంలో మువ్వలు/( గజ్జెల)కు ఉన్న అనుబంధం విడదీయలేనిది అనే విషయాన్ని గ్రహిస్తుంది. బంజార భోరీ...

# ఎదుటి మనిషికి చెప్పేటందుకే




నీతులు, ధర్మాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, ఏదైనా సరే ఇతరులకు చెప్పటానికి, బోధించటానికి ఉంటాయి. తాము ఆచరించటం ప్రారంభించ గానే చాలా కష్టంగా మారతాయి. అందుకే మన సినీ కవి ఏనాడో చెప్పాడు 'ఎదుటి మనిషికి చెప్పేటందుకే నీతులు ఉన్నాయి' అని. మనకో ఉటంకింపూ ఉంది. హరిదాసుగారు, వారి కథా సందర్భంగా ఉల్లి తినడం వల్ల కలిగే అనర్థాలను ఏకరువు పెట్టి దానిని విసర్జించాలని చెప్పాడట. ఇంటికి వెళ్ళి భోజనం చేస్తున్నపుడు భార్య ఉల్లి లేకుండా చేసిన పాకాన్నీ వడ్డిస్తే, ఇదేమిటీ? అని ప్రశ్నించి, ఓసి పిచ్చిదానా! ఉల్లి గురించి ప్రేక్షకులకు చెప్పానే కానీ, నాకు వద్దన్నానా? అని తిట్టి పారేశాడని చెప్పుకుంటాం మనం. అంటే చెప్పడానికి ఎన్నయినా చెబుతాం. అవన్నీ మన కోసం కాదని అర్థం. ఇప్పుడు నాయకుల మాటలు, బాబాలు, ప్రవచనకారులు మాట్లాడుతున్న మాటలు, బోధనలు విన్నపుడు హరిదాసుగారు గుర్తుకు రాక మానదు. మాటలకు చేతలకు ఎక్కడా పొంతన లేక పోవడం అనేది మనల్ని పట్టి పీడిస్తున్న పెద్ద జాడ్యం. విన్న వన్నీ చాలా బాగా అనిపిస్తాయి. చెబుతున్న వాళ్లు గొప్పవాళ్లుగా కీర్తించబడతారు. కానీ అసలు ఆచరణకు వచ్చే సరికి చేతులెత్తేస్తారు. ఇదీ మన బోధకుల వరుస. ఒకసారి మహాత్మాగాంధీ గారిని వారి అనుచరులు ఇలా దీన్ని ఆచరించటం సాధ్యమవుతుందా? అని అడిగారట. అప్పుడు గాంధీ ఏమన్నాడంటే, నేను పది రోజుల తర్వాత చెబుతానని చెప్పి తాను ఆ పదిరోజులు ఆచరించి సాధ్యమేనని తెలుసుకుని అడిగిన వారికి చెప్పాడని ప్రతీతి. ఇప్పుడలా ఎవరున్నారు! మాటలు కోటలు దాటుతాయి. చేతలు గడపలు దాటవు అన్నట్లు గానే సాగుతున్నది. ఈ మధ్య మనం చాలా ఇష్టంగా సోషల్ మీడియాలో వింటున్న ప్రబోధాలు.. ముఖ్యంగా ఈష పౌండేషన్ అధినాయకుడు జగ్గీ వాసుదేవ్ ఆలోచనలూ, వివరణలు, బోధనలు చాలా మందిని ఆకట్టుకుంటున్నాయి. ఆయన తమిళనాడులో పెద్ద ఆశ్రమం, శిష్య బృందం, దాని నిర్వహణ చాలా పెద్ద వ్యవస్థనే ఉంటుంది. డ్యాన్సులు, పాటలు, మాటలు, క్షేత్ర పర్యటనలూ, ప్రకృతి ఆస్వాదనలు, ఇన్నీ అన్నీ కావు, పెద్ద ఫాలోయింగ్ ఉన్న గురువర్యులు ఆయన. అయితే ఇటీవల ఒక రిటైర్డ్ ప్రొఫెసర్ కామరాజు మద్రాసు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ను వేసారు. అదేమంటే తన ఇద్దరు కుమార్తెలను ఈష పౌండేషన్ నుండి విడిపించాలని హైకోర్టును కోరారు. ఈ కేసు విచారణను చేపట్టిన హైకోర్టు, సద్గురు జగ్గీ వాసుదేవ్ ఒక ప్రక్క తన కుమార్తెకు చక్కగా పెళ్లి చేసి, జీవితంలో స్థిరపడేట్లు చేసి, మరో ప్రక్క ఇతర యువతులను ఐహిక జీవితాన్ని వొదిలి యోగా కేంద్రాల్లో సన్యాసినులుగా బతికే విధంగా ఎందుకు ప్రోత్సహిస్తున్నారని కోర్టు ప్రశ్నించింది. తన కూతుళ్ళను పౌండేషన్ మాయలో పడేసి ఆశ్రమానికి బంధీలుగా చేశారని తండ్రి ఆవేదనకు కోర్టు జగ్గీని అలా ప్రశ్నించింది. 'ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నామని భావిస్తున్న మీకు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం పాపంగా కనపడటంలేదా?' అని ధర్మాసనం ఆ ఇద్దరు కుమార్తెలనూ ప్రశ్నించింది. ఇదీ మన 'సద్గురు' ఆచరణ! విచారణ చేస్తున్నా చివరికి కోర్టు ఏం చేస్తుంది అనేది. ఆయన ప్రభావ పలుకుబడిల మీద ఎలా పరిణమిస్తుందనేది వేరే విషయం. ఇక్కడే ఇంకో ప్రస్తావన చూడవచ్చు. ఈ మధ్య ఆంధ్రప్రదేశ్లో సనాతన ధర్మాచరణ కోసం బయలు దేరిన పవన్ కళ్యాణ్ మాటలే ఎలా మారాయో గమనించవచ్చు. 'నేను బలమైన సనాతన ధర్మాన్ని ఆచరించే వాడిని, దాన్ని కాపాడటానికి కృషి చేస్తాను' అని ప్రకటించాడు. అంతకు ముందు ఓ ఇంటర్వ్యూలో ఇదే పవన్ 'గోమాంసం గురించి ఇపుడు ఇంత గొడవ జరుగుతోంది. నాకు ఆకలివేసి, వేరే దారిలేక పోతే, బీఫ్ తినాల్సి వస్తే తిని ముందుకు పోతాను' అని కుండబద్దలు కొట్టారు. మన చాగంటివారు చేసిన ఒక బోధనలో ఏమన్నారంటే, 'భార్యకు విడాకులు ఇవ్వటం, దంపతులు విడిపోవటం అనే మాట సనాతన ధర్మంలో లేనే లేదని చెప్పారు. ఒకవేళ పొరపాట్లు ఏమైనా చేసినా ఉద్ధరించి మళ్లీ తన ప్రక్కకు తెచ్చుకోవడమే చేయాలి గౌతమునిలా' అని ప్రవచించారు. ఇది ఆయనకు వర్తిస్తుందా? అని మాత్రం ప్రశ్నించకండి. నిజంగా ధర్మాన్ని ఆచరించాలని వీరికి ఉందా? సనాతనధర్మం అనే ఒక భావాన్ని పట్టుకుని రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోవటం తప్ప. సమధర్మ పాటింపే నేటి కాల ధర్మము. అందరినీ సమంగా చూడాలనేదే అందరూ పాటించాల్సిన ధర్మం. శాశ్వతమైన నీతులు, ధర్మాలు, ఆచరణలు ఉండవు. కాలాన్ని బట్టి ఆచారాలు, నీతులు మారతాయి. అట్లాంటిది, తిరిగి వెనక్కి వెళతామని ఎవరు చెప్పినా అది వాస్తవం కాదని అర్థం చేసుకావాలి. ఎదుటి వాళ్లకు చెప్పటానికే అన్ని విషయాలూ ఉన్నాయని సద్గురులు నిరూపించారు. ఆ అపర సనాతన ధర్మాలూ నిరూపిస్తున్నాయి. వినేవాళ్లంగా మనమంతా అప్రమత్తంగా ఉండాలి మరి!

## ఎన్నికొచ్చిన ప్రతిసారీ తప్పని నమోదు
## పట్టభద్రుల ఎమెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్
## సెప్టెంబర్ 30 నుంచి కొత్త ఓటర్ల నమోదు
## శాశ్వత జాబితా రూపకల్పనకు డిమాండ్

# ఓటుకే భద్రత లేదు!



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల తంతు ప్రహసనంలా మారింది. ఈ జాబితాలో పేరు ఉండాలంటే ప్రతిసారి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని చెబుతుండడం అందరికీ ఇబ్బంది అవుతోంది. వచ్చే ఏడాది మార్చి నెలలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు తాజాగా షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడి వరకు బాగానే ఉన్నా, గతంలో ఓటుహక్కు వినియోగించుకున్న పట్టభద్రుల జాబితా లేదని, మళ్లీ కొత్తగా నమోదుకు చర్యలు చేపట్టింది.

కొరిటెపాడు(గుంటూరు): ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని అర్హులైన పట్టభద్రులంతా సెప్టెంబర్ 30వ తేదీ నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో తమ ఓటు నమోదు చేసుకోవాల్సి ఉంది. ఈ ఎన్నికలు జరిగే ప్రతిసారీ ఇలా ఓటు హక్కు నమోదు చేసుకోవాలంటే ఎలా అంటూ ఓటర్లు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు లేకపోయినా.. పట్టభద్రులైతే చాలు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉంది. ఎమ్మెల్సీకి పోటీ చేసే అభ్యర్థికి తొలి, ద్వితీయ, తృతీయ ప్రాధాన్య ఓట్ల ద్వారా కనీసం 50 శాతంపై అనుకూలంగా పడితేనే విజయం వరిస్తుంది.

### 3 లక్షలు దాటే అవకాశం

ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని 2019 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 2,48,799 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో కేవలం 1,14,325 (45.79 శాతం) మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. మార్చి 2025లో జరిగే పట్టభద్రుల ఎన్నికలకు సుమారు 3 లక్షల మందికిపైగా నమోదు చేసుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

### నమోదు నిబంధనలు ఇవీ..

' ఈ ఎన్నికలు జరిగే నియోజకవర్గాల పరిధిలో ఏదైనా డిగ్రీ పూర్తి చేసినవారు మళ్లీ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి.' ఫాం 18 వినియోగించుకుని దరఖాస్తు అందించాలి. ' సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో నమోదుకు అవకాశం ఉంది. ' ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే.. అధికారులు నేరుగా ఇంటి చిరునామాకు వచ్చి ధ్రువపత్రాలను పరిశీలిస్తారు. ' ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే ఎలాంటి పరిశీలనా ఉండదు. ' ఫాం 18లో వివరాలను తొలుత పూరించాలి. ఆధార్ కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ నకలు, నివాస ధ్రువపత్రం సెట్‌గా చేసి మండల తహసీల్దార్, గ్రామ సచివాలయం, మీ సేవా కేంద్రాల్లో అందించవచ్చు.

### హక్కులను హరించినట్టే..

పట్టభద్రుల ఎన్నికలు జరుగుతున్న ప్రతిసారీ ఓటు నమోదు చేయించుకోమనడం సరికాదు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయకుండా ఏకపక్షంగా ఉత్తర్వులు ఇవ్వడమంటే ప్రజల హక్కులను హరించినట్లే. గతంలో పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు వేసిన వారిని కొత్తగా నమోదు నుంచి మినహాయించాలి. – తూము వెంకటేశ్వరరెడ్డి, బీకాం, గుంటూరు

### పునరాలోచన అవసరం

పట్టభద్రుల ఓటు నమోదును గ్రామ సచివాలయాల్లో చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలి. ఎన్నికలు జరిగిన ప్రతిసారీ ఓటు నమోదు పట్టభద్రులను అనుమానించడమేనని భావిస్తున్నాం. దీనిపై ఎన్నికల కమిషన్ పునరాలోచన చేయాలి.

# కొలికిపూడితో విసిగిపోయాం

-ఇక ఆయనతో కలిసి పనిచేయలేం

-తేల్చి చెప్పిన తిరువూరు

-నియోజకవర్గ టీడీపీ నేతలు



విజయవాడ/తిరువూరు: తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వైఖరితో విసిగిపోయామని, ఆయనతో కలిసి పనిచేయలేమని టీడీపీ సీనియర్లు తేల్చిచెప్పారు. తిరువూరు నియోజకవర్గ టీడీపీ విస్తృతస్థాయి సమావేశం ఆదివారం తిరువూరులో జరిగింది. అధిక శాతం నాయకులు సమావేశాన్ని బహిష్కరించడంతో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని కంగుతిన్నారు. ఎమ్మెల్యేని వ్యతిరేకిస్తున్న నాయకులతో లక్ష్మీపురం మనో గార్డెన్స్‌లో సమావేశం ఏర్పాటు చేసి బుజ్జగించేందుకు ప్రయత్నించగా.. నాయకులెవరూ వెనక్కి తగ్గలేదు. పార్టీ శ్రేణులతో సమన్వయ లేమి, నాయకులను సైతం దూషించే ఎమ్మెల్యేతో పనిచేసేది లేదని తెగేసి చెప్పారు. టీడీపీ నేతలపైనే ఎమ్మెల్యే కేసులు పెట్టించడం, వేధింపులకు గురిచేయడంతో తాము అభద్రతా భావానికి లోనవుతున్నామని, ఎన్నికల్లో కష్టపడి గెలిపించిన తమకు అడుగడుగునా ఇబ్బందులే ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

### సమన్వయ కమిటీ ఏర్పాటు చేస్తాం

కాగా.. తిరువూరు టీడీపీ నేతలను సమన్వయం చేసేందుకు ఐదుగురు సభ్యులతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేస్తామని పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తెలిపారు. ఎంపీ చిన్ని, వర్ల రామయ్య హామీలతో సంతృప్తి చెందని నాయకులు నియోజకవర్గ పార్టీ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్టు ప్రకటించి వెళ్లిపోయారు. కాగా.. తన భార్యను ఎమ్మెల్యే వేధింపులకు గురిచేస్తున్నారని అధిష్టానానికి ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని చిట్టేల సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు తన అనుచరులతో చిట్టేలలో నిరసనకు దిగారు. ఎమ్మెల్యే వేధింపులతో తన భార్య ఆత్మహత్యాయత్నం చేసి చావుబతుకుల్లో ఉందని, ఈ విషయమై తాను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు, జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు ఫిర్యాదు చేసినా స్పందించలేదని వాపోయారు.

# 22న డ్రోన్ సమ్మిట్

-మంగళగిరిలో రెండు రోజుల సదస్సు

-కృష్ణా తీరం వద్ద 5 వేల డ్రోన్లతో దేశంలోనే అతిపెద్ద డ్రోన్ షో

-ఇన్‌ఫ్రా-ఇన్వెస్ట్‌మెంట్ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్



అమరావతి: పౌర సేవల్లో డ్రోన్లను వినియోగించేలా డ్రోన్ టెక్నాలజీపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 22, 23 తేదీల్లో అమరావతి డ్రోన్ సమ్మిట్-2024 పేరిట రాష్ట్ర ప్రభుత్వం జాతీయ సదస్సు నిర్వహిస్తోంది. రాష్ట్రాన్ని డ్రోన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ఈ డ్రోన్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ఇన్‌ఫ్రా ఇన్వెస్ట్‌మెంట్ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ తెలిపారు. ఆదివారం ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లోని ఫైబర్ నెట్ కార్యాలయంలో డ్రోన్ సమ్మిట్ లోగోను, వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ నెల 22న మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్‌లో ఈ సదస్సును సీఎం చంద్రబాబు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. డ్రోన్ సమ్మిట్‌కు దాదాపు వెయ్యి మంది ప్రతినిధులు, 400 మంది డ్రోన్స్ రంగంలో అనుభవం ఉన్న సంస్థ ప్రతినిధులు హాజరవుతారన్నారు. రాష్ట్రంలో డ్రోన్స్ రంగంలో ఉత్సాహం చూపే అన్ని వర్సిటీలు, విద్యాసంస్థల సహకారం కూడా తీసుకుంటున్నామని తెలిపారు. సదస్సులో భాగంగా 22న కృష్ణా తీరంలో దేశంలోనే తొలిసారిగా సుమారు 5 వేల డ్రోన్లతో భారీ డ్రోన్ షో నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.

### నమోదు చేసుకోండి

డ్రోన్ సమ్మిట్ సందర్భంగా ఔత్సాహికుల కోసం 8 అంశాలపై అమరావతి డ్రోన్ హ్యాకథాన్ నిర్వహిస్తున్నామని ఏపీ డ్రోన్ కార్పొరేషన్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ తెలిపారు.

# రూ.1,814 కోట్ల డ్రగ్స్ సీజ్



అహ్మదాబాద్/న్యూఢిల్లీ: మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో భారీగా మాదకద్రవ్యాలు పట్టు బడ్డాయి. ఓ ఫ్యాక్టరీ నుంచి రూ.1,814 కోట్ల విలువైన 907 కిలోల మెఫెడ్రిన్‌తోపాటు, ముడి సరుకును, యంత్ర పరికరాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్(ఏటీఎస్), ఢిల్లీ నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సీబీ)సంయుక్తంగా జరిపిన దాడిలో బగ్రోడా పారిశ్రామిక ఎస్టేట్‌పై శనివారం దాడి జరిపినట్లు అధికారులు తెలిపారు. గుజరాత్ ఏటీఎస్ యూనిట్ సారథ్యంలో ఇంతభారీగా డ్రగ్స్ పట్టుబడిన ఘటన ఇదే. ఫ్యాక్టరీలో రోజుకు 25 కిలోల మెఫెడ్రిన్ తయారవుతోందని చెప్పారు. ఈ సందర్భంగా ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకరు 2017లో మహారాష్ట్రలోని అంబోలిలో మెఫెడ్రిన్ పట్టుబడిన కేసులో ఐదేళ్ల జైలు శిక్ష అనుభవించాడని అధికారులు వివరించారు.

### అమృత్‌సర్‌లో రూ.10 కోట్ల కొకైన్ లభ్యం

అమృత్‌సర్‌లో రూ.10 కోట్ల విలువైన కొకైన్‌ను స్వాధీనం పోలీసులు చేసుకున్నారు. ఇటీవల ఢిల్లీలో రూ.5,620 కోట్ల విలువైన 560 కిలోల కొట్కకైన్, 40 కిలోల మారిజువానాను సీజ్ చేయడం తెలిసిందే. ఆ కేసు దర్యాప్తు క్రమంలోనే తాజాగా కొకైన్ పట్టుబడింది. ఈ సందర్భంగా ఒక వ్యక్తితోపాటు అతడి టయోటా కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు విదేశాలకు పరారయ్యేందుకు ఏర్పాట్లు చేసుకున్నాడని అధికారులు తెలిపారు.

# మూడు జోన్లు.. మూడు నెలల గడువు

వేసవి డిమాండ్ తట్టుకునేందుకు విద్యుత్తు వ్యవస్థ బలోపేతంపై దృష్టి



హైదరాబాద్: వేసవి డిమాండ్‌ను తట్టుకునేందుకు నగరంలోని మూడు జోన్ల పరిధిలో నెట్‌వర్క్ బలోపేతంపై విద్యుత్తు పంపిణీ సంస్థ దృష్టిపెట్టింది. ఇప్పటికే పలు సర్కిళ్ల పరిధిలో కొత్తలైన్లు వేస్తున్నారు. ఎల్‌టీ, 11కేవీ, 33 కేవీ లైన్ల పనులు వివిధ దశల్లో ఉన్నాయి. బహుముఖ వ్యూహంతో ఈ పనులను డిస్కం చేపట్టింది. గతేడాది వేసవిలో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పెరిగే డిమాండ్‌ను తట్టుకోవడం ఒకటైతే.. అంతరాయలను తగ్గించడం, సరఫరా నష్టాలకు అడ్డుకట్ట వేసేందుకు పనులు చేపట్టింది. గత వేసవిలో కొన్ని ప్రాంతాల్లో 30-50 శాతం వరకు డిమాండ్ పెరిగింది. వీటిని దృష్టిలో పెట్టుకుని 60 శాతం లోడ్ దాటిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో అదనపు పీటీఆర్‌ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఉపకేంద్రాల నిర్మాణాలు జరుగుతున్నాయి. మాస్టర్‌ప్లాన్, ఆపరేషన్, కన్‌స్ట్రక్షన్ విభాగాలు పనులు చేస్తున్నాయి. వీటికి వేర్వేరు పథకాల కింద నిధులు సమకూర్చేకునేలా డిస్కం కసరత్తు చేస్తోంది. శివారుల్లో విస్తరణ పనులు ఎక్కువగా చేపట్టిన రంగారెడ్డి జోన్‌లోనే రూ.212 కోట్లు ఖర్చు చేస్తున్నారు. మెట్రోజోన్, మేడ్చల్ జోన్‌లో పెద్ద ఎత్తున పనులను చేపట్టారు. డిసెంబరు నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులకు సీఎండీ లక్ష్యాలు నిర్దేశించారు.

# వారం రోజులూ వదిలేసి హైడ్రామా

-చిన్నారి అశ్వియ అంజుమ్

హత్య కేసును పట్టించుకోని సర్కారు

-నిందితుల ఆచూకీ కనుక్కోవడంలో

అంతులేని నిర్లక్ష్యం

-జగన్ వస్తున్నారనగానే

సర్కారు హడావుడి

-మంత్రుల పర్యటన..

నిందితులు దొరికినట్లు ప్రకటన

-ప్రతిపక్షంపై ఆరోపణలు చేస్తూ

కూటమి ప్రభుత్వం హైడ్రామా



తిరుపతి: చిత్తూరు జిల్లా పుంగనూరులో చిన్నారి అశ్వియ అంజుమ్ హత్య ఉదంతంపై కూటమి ప్రభుత్వం హైడ్రామాకు తెరతీసింది. అంజుమ్ కిడ్నాప్, ఆపై హత్య ఘటనను వారం రోజులుగా పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం... ఆదివారం ఒక్కసారిగా హడావిడి చేసింది. వారంరోజులుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఈ కేసులో చిన్న క్లూ కూడా సాధించలేదు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్ వస్తున్నారని తెలియడంతో హడావుడిగా ఆదివారం ముగ్గురు మంత్రులు పుంగనూరులో వాలిపోయారు. వస్తూనే.. నిందితులు దొరికినట్లు ప్రకటించేశారు. మదనపల్లి ఆర్డీవో ఆఫీసులో అగ్ని ప్రమాదం జరిగి కొన్ని కాగితాలు తగలబడినట్లు తెలియగానే హుటాహుటిన ప్రత్యేక హెలికాప్టర్‌లో డీజీపీని, అధికారులను అక్కడికి పంపించి గంట గంటకు సమీక్ష చేసినముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు... పుంగనూరులో చిన్నారి కిడ్నాప్.. ఆపై హత్య ఘటన అంత ప్రాధాన్యత కలిగినదిగా కనిపించలేదు. కనీసం ఈ ఘటన జరిగిన ఎనిమిదో రోజు వరకుస్పందించాలని కూడా ఆయనకు అనిపించలేదు. కానీ, మాజీ సీఎం పరామర్శకు వస్తున్నారని తెలియగానే పెద్ద హైడ్రామాకు తెరతీశారు. ఒక్కసారిగా ముగ్గురు మంత్రులను పుంగనూరు పంపారు. బాలిక తండ్రిని ఆయన ఫోన్‌లో పరామర్శించారు. తమ ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకుంటూ నిస్సిగ్గుగా ఈ ఘటనను కూడా తన రాజకీయ స్వార్థానికి ఉపయోగించుకోవాలని ప్రయత్నించారు. బాలిక కిడ్నాప్, హత్య గురించి ప్రశ్నించిన ప్రతిపక్షంపై పుంగనూరులో మంత్రులు అడ్డగోలు ఆరోపణలు చేయడమే ఇందుకు నిదర్శనం.

### హడావుడిగా ముగ్గురు మంత్రులు ప్రత్యక్షం..

నిజానికి.. చిన్నారి అంజుమ్ గత నెల 29న కనిపించకపోవడంతో తల్లిదండ్రులు అదేరోజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు విచారిస్తున్నామని చెప్పినప్పటికీ చిన్నారి ప్రాణాలను కాపాడలేకపోయారు. దీంతో ఈ నెల 2న బాలిక విగతజీవిగా కనిపించింది. ఆమె హత్యకు గురైనట్లు పోలీసులూ ధ్రువీకరించారు. అయితే, హత్యకు గల కారణాలు, నిందితుల గురించి విచారిస్తున్నామని అప్పట్లో వారు చెప్పారు. కానీ, రోజులు గడుస్తున్నా కేసులో ఎలాంటి పురోగతి లేకపోవడంతోపాటు నిందితుల ఆచూకీని పోలీసులు కనిపెట్ట లేకపోయారు. ఈ నేపథ్యంలో.. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 9న పుంగనూరు రానున్నారని తెలియడంతో ముగ్గురు మంత్రులు ఆదివారం హడావుడిగా పుంగనూరులో ప్రత్యక్షమయ్యారు. కలెక్టర్, ఎస్పీలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆ తర్వాత ముగ్గురు నిందితులను అరెస్టుచేసినట్లు ప్రకటించారు. దీంతో ఎనిమిది రోజులుగా కనిపించని నిందితులు మాజీ సీఎం వస్తున్నారనే సరికి దొరికిపోయారా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### చిన్నారిని ఎందుకు కాపాడలేకపోయారు?

ఇక కిడ్నాప్‌కు గురైన ఏడేళ్ల చిన్నారి ఆచూకీని కనిపెట్టలేని ప్రభుత్వం.. ఎనిమిది రోజుల తరువాత నిందితులను పట్టుకున్నట్లు హోంమంత్రి అనిత ప్రకటించడంపై స్థానికులు మండి పడుతున్నారు. బాలిక ఆచూకీ కోసం 12 బృందాలను ఏర్పాటుచేశామని వెల్లడించిన హోంమంత్రి.. అశ్వియను ప్రాణాలతో తల్లిదండ్రులకు ఎందుకు అప్పగించలేకపోయారని సూటిగా ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి.. చిన్నారి కిడ్నాప్ అయిన రోజు నుంచి ప్రభుత్వం, పోలీసులు నిర్లక్ష్యంగానే వ్యవహరించారు. ఆమె ఆచూకీ కనుగొనలేకపోయారు. పైగా.. హత్యకు ముందు పట్టణ పరిధిలోనే చిన్నారిని దాచి ఉంచారనే ప్రచారం బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో.. పోలీసులు ఆమె ఆచూకీ కనిపెట్టలేకపోవడంపై స్థానికులు మండి పడుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా తెలుస్తున్నా.. సర్కారు వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే ముగ్గురు మంత్రులు అనిత, రాంప్రసాద్‌రెడ్డి, ఫరూక్ పుంగనూరుకు చేరుకుని బాధిత కుటుంబంపై ఒత్తిడి తెచ్చి తమకు అనుకూలంగా మాట్లాడించుకున్నారని వారు ఆరోపిస్తున్నారు. నిజంగా ప్రభుత్వం బాగా పనిచేసి ఉంటే.. చిన్నారి ఎందుకు హత్యకు గురైందన్న ప్రశ్నను స్థానికులు లేవనెత్తుతున్నారు. వైఎస్ జగన్ పుంగనూరుకు వస్తే ప్రభుత్వ వైఫల్యం బయటపడుతుందనే సీఎం, మంత్రులు హడావుడి చేస్తూ వైఎస్సార్‌సీపీపై విమర్శలు

# మహిళా ప్రజాప్రతినిధులంటే అలుసా?

-వారిని ఇష్టారాజ్యంగా

పదవి నుంచి తొలగించడం తగదు

-ఎన్నికల్లో కష్టపడి గెలిచిన

మహిళలను కించపరచొద్దు

-సుప్రీంకోర్టు స్పష్టీకరణ



న్యూఢిల్లీ: ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన ప్రజాప్రతినిధిని పదవి నుంచి తొలగించడాన్ని సాధారణ విషయంగా తీసుకోవద్దని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాప్రతినిధిగా గెలిచిన మహిళలను ఇష్టారాజ్యంగా పదవుల నుంచి తొలగించడం సరైంది కాదని పేర్కొంది. మహారాష్ట్రలో ఓ గ్రామ మహిళా సర్పంచిని పదవి నుంచి తప్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును న్యాయస్థానం కొట్టివేసింది. మహిళలు గ్రామ సర్పంచి కావడాన్ని చాలామంది తట్టుకోలేకపోతున్నారని సుప్రీంకోర్టు ఆక్షేపించింది. దేశమంతటా ఇలాంటి పరిస్థితి ఉందని పేర్కొంది. నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం మహిళల్లో ఉండదన్న అభిప్రాయం ప్రజల్లో ఉందని వెల్లడించింది. నిజానికి మహిళల్లో చక్కటి పరిపాలనా సామర్థ్యాలు ఉంటాయని, వారిని తక్కువ అంచనా వేయొద్దని సూచించింది. మనీశ్ రవీంద్రపన్ పాటిల్ అనే మహిళ మహారాష్ట్రలో జలగావ్ జిల్లా విచే?డ్ గ్రామ సర్పంచిగా ఎన్నికయ్యారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన భవనంలో ఆమె తన అత్తతో కలిసి నివసిస్తున్నారని గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఒక ప్రజాప్రతినిధి కబ్జా చేసిన స్థలంలో కట్టిన ఇంట్లో నివసించడం చట్టవిరుద్ధమని ఆమెపై అనర్హత వేటు వేయాలని కోరారు. ఈ ఆరోపణలను మనీశ్ రవీంద్రపన్ పాటిల్ ఖండించారు. తాను భర్త, పిల్లలతో కలిసి అద్దె ఇంట్లో ఉంటున్నానని స్పష్టంచేశారు. కలెక్టర్ సరైన విచారణ చేయకుండా తెలుసుకోకుండా పాటిల్‌ను సర్పంచి పదవి నుంచి తొలగించారు. దీన్ని ఆమె బాంబే హైకోర్టులో సవాలు చేశారు. హైకోర్టు కూడా కలెక్టర్ నిర్ణయాన్ని సమర్థించడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌తో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. బాంబే హైకోర్టు ఉత్తర్వును తోసిపుచ్చింది. పాటిల్ సర్పంచిగా విధులు నిర్వర్తించవచ్చంటూ తీర్పు వెలువరించింది. దేశంలో లింగ సమానత్వం కోసం, మహిళా సాధికారత కోసం ఒకవైపు కృషి కొనసాగుతుండగా, మరోవైపు వారిని నిరుత్సాహపర్చే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చింది. ప్రజల ఆలోచనా ధోరణిలో మార్పు రావాలని, మహిళలను ప్రోత్సహించాలని స్పష్టం చేసింది. వారిని కింపచర్చడం, అలుసుగా తీసుకోవడం తగదని హితవు పలికింది. పేర్కొంది.

# పంటల బీమా.. ఏదీ ధీమా!

ధారూర్‌లో దెబ్బతిన్న పత్తి పంటను

పరిశీలిస్తున్న ఏఈఓ

పరిగి మండలం నజీరాబాద్ తండాకు

చెందిన దానిబాయి అనే రైతు నాలుగెకరాల

పొలంలో కంది సాగు చేశారు.

ఇందుకోసం రూ.40 వేలు పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. కలుపు తీత అనంతరం పైరు కళకళలాడే దశలో కురిసిన భారీ వర్షాలు పంటను దెబ్బతీశాయి. నవాబుపేటకు చెందిన శేఖర్‌రెడ్డి ఐదెకరాల్లో మూడెకరాలు ఇతర, రెండెకరాల్లో కూరగాయ పంటలు సాగు చేశారు. వర్షాలకు టమాటా, క్యాలీఫ్లవర్, క్యాబేజీ కుళ్లిపోయి రంగుమారి నష్టం జరిగింది. పెట్టుబడి సైతం రావడం లేదు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం జరిగితే ఆదుకునే బీమా పథకం గత మూడేళ్లుగా అమలు కావడం లేదు. కోటి ఆశలతో రైతులు ఖరీఫ్ సీజన్‌కు శ్రీకారం చుట్టినా చివరకు కష్టాలు నష్టాలే వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ధీమా లేకపోవడంతో ఆఖరుకు పెట్టిన పెట్టుబడులు కూడా అందకుండా పోతున్నాయని వాపోతున్నారు. జిల్లాలోని పరిగి, వికారాబాద్, తాండూరు, కొడంగల్ నియోజవకర్గాల్లో వానాకాలం సాధారణ సాగు 5,78,874 ఎకరాలు. వివిధ రకాల పంటలు 5,35,650 ఎకరాల్లో సాగులోకి వచ్చాయి. ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న, జొన్న ఉన్నాయి. సీజన్ ప్రారంభ సమయంలో వాతావరణ పరిస్థితులు అనుకూలించలేదు. దీంతో 43 వేల ఎకరాలు సాగుకు నోచుకోలేదు.



ప్రధానంగా వరి పంటకు అవరోధం కలిగింది.

### మూడేళ్లుగా ఊసే లేదు

గతంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేసేవి. మూడేళ్లుగా దాని ఊసే లేకపోవడంతో పరిహారం అందకుండా పోతోంది. జిల్లాలోని పరిగి, మోమిన్‌పేట, ధారూర్, పెద్దేముల్, తాండూరు, కుల్కచర్ల, నవాబుపేట, యాలాల, మర్పల్లి, వికారాబాద్ మండలాల్లో సుమారు 15 వేల ఎకరాల్లో ఆయా పంటలకు నష్టం కలిగింది. ఇప్పటికైనా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని డివిజన్ రైతులు కోరుతున్నారు.

### భారీ వర్షాలతో..

గత నెలలో కురిసిన భారీ వర్షాలు అన్నదాతల ఆశలను తుంచేసింది. వేలకు వేలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పైర్లు ఆశాజనకంగా ఉన్న సమయంలోనే వరుణుని దెబ్బకు పరిస్థితులు తారుమారయ్యాయి. ఎక్కువగా పత్తి, మొక్కజొన్న, జొన్న, కంది పంటలకు నష్టం వాటిల్లింది. ఒక్కో పత్తి మొక్కకు కనీసం 40 నుంచి 50 కాయలు ఉంటేనే మంచి దిగుబడులు వస్తాయి. కానీ వీటిలో సగం కూడా లేవని రైతులు వాపోతున్నారు. మొక్కజొన్నకు ఎకరాకు రూ.10వేల వరకు, పత్తికి రూ.26 వేలకు పైగా పెట్టుబడులు పెట్టాల్సి వచ్చిందని చెబుతున్నారు.

### అంచనాలు పంపాం

**-మోహన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి.**

భారీ వర్షాల కారణంగా వివిధ మండలాల్లో 1432 ఎకరాల్లో నష్టం జరిగింది. ప్రభుత్వానికి అంచనాలు పంపాం. వాతావరణం అనుకూలించడంతో యాసంగిలో ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా రైతులను ప్రోత్సహిస్తున్నాం.

# సంతాన భాగ్యం.. కల సాఫల్యం

-గాంధీలో త్వరలో

అత్యాధునిక ఐవీఎఫ్ కేంద్రం

-కేంద్రంలో పరికరాలు

గాంధీ ఆసుపత్రి, గాంధీ ఆసుపత్రిలో సంతాన సాఫల్య కేంద్రంలో పూర్తిస్థాయి వైద్య సేవల్ని అందించేందుకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. పెళ్లై ఏళ్లు గడిచినా పిల్లలు పుట్టకపోవడంతో ఎంతోమంది దంపతులు కార్పొరేట్, ప్రైవేటు సెంటర్ల చుట్టూ తిరుగుతూ రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఇది పేద, మధ్యతరగతి వారికి తలకుమించిన భారమే. ఇలాంటి వారికి ఊరట కలిగిస్తూ.. పైసా ఖర్చు లేకుండా సంతాన సాఫల్యం కల్పించేందుకు సర్కారు గాంధీ ఆసుపత్రిలో ఇన్ విట్రో ఫెర్టిలిటీ (ఐవీఎఫ్) కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. మంత్రి ఆదేశాలతో.. ఇటీవల గాంధీ ఆసుపత్రిని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సందర్శించారు. ఈసందర్భంగా కేంద్రం ఏర్పాటుకు నిధులు మంజూరైన విషయాన్ని తెలుసుకొని త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. సాకారం కానున్న ఐదేళ్ల కల... గాంధీలో 2018లో సంతాన సాఫల్య కేంద్రం ఏర్పాటు చేశారు. కోవిడ్ కారణంగా ఈ ఆసుపత్రిని నోడల్ సెంటర్‌గా మార్చడంతో ఫెర్టిలిటీ సేవలు నిలిచిపోయాయి. కరోనా అనంతరం 2021 సెప్టెంబరులో తిరిగి పునఃప్రారంభించారు. 2022 జనవరిలో పలు రకాల వసతులు కల్పించి ఇంట్రా యుటెరిన్ ఇన్‌సెమినేషన్(ఐయూఐ) అందుబాటులోకి తెచ్చారు. ప్రతి నెల సుమారు 800 మందికి వైద్యసేవలు అందించి 40శాతం ఫలితాలు సాధించారు. ఈ నేపథ్యంలో 200 పడకల మదర్ చైల్డ్ హెల్త్ (ఎంసీహెచ్) సూపర్ స్పెషాలిటీ సెంటర్ అందుబాటులోకి రావడం, మంత్రి ఆదేశాలు జారీ చేయడంతో ఐవీఎఫ్ కేంద్రాన్ని మరింత పటిష్టం చేసేందుకు తగిన నిధులు కేటాయించి, అన్ని హంగులతో తీర్చిదిద్దుతున్నారు. కార్పొరేట్‌కు దీటుగా.. గాంధీ ఎంసీహెచ్ భవనంలో ఏర్పాటు చేసిన ఐవీఎఫ్ సెంటర్‌ను అధునాతన పరికరాలు, సౌకర్యవంతమైన వసతులతో కార్పొరేట్‌కు దీటుగా రూపొందించారు. ఎంబ్రియాలజీ ల్యాబ్, ఐవీఎఫ్ ఆపరేషన్ థియేటర్, ఆండ్రాలజీ ల్యాబ్‌లు, ఫలదీకరణ చేసేందుకు ఆధునిక ఎక్విప్‌మెంట్, సెమన్ ఎనాలసిస్ యంత్రాలు, రీఏజెంట్స్ డయాగ్నోస్టిక్ హిస్టరీ లేపరోస్కోపీ, అల్ట్రాసౌండ్, కంట్రోల్ వేరియంట్, హైపర్ స్టిమిలేషన్ (సీఓఏ)లను సమకూర్చుతున్నారు. ఐవీఎఫ్‌లో ఎంబ్రియాలజీ ప్రక్రియ అత్యంత కీలకమని వైద్యనిపుణులు తెలిపారు.

### అన్నిరకాల సేవలు ఉచితం

**- రాజకుమారి, గాంధీ సూపరింటెండెంట్**



సంతానంలేని దంపతులు పిల్లల కోసం రూ.లక్షలు ఖర్చు చేస్తుంటారు. ఇక్కడి ఐవీఎఫ్ సెంటర్‌లో అన్ని రకాల వైద్యసేవలు ఉచితంగా పొందవచ్చు. మందులు, స్కానింగ్ ఇతర వైద్యపరీక్షలు, సేవల కోసం పైసా ఖర్చు చేసే అవసరం లేదు. త్వరలోనే ఐవీఎఫ్ సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తాం.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com